సాక్షి ప్రకాశం

శనివారం । 21 । అక్టోబర్ । 2023



ఉద్యోగుల సమస్యలకు సత్వర పరిష్కారం

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు.

- 2లో..



ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు.

- 2లో..

గరిష్ఠం/కనిష్ఠం
34.7/27.3

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉంది. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

కాత్యాయనిగా బాలా త్రిపురసుందరీదేవి



కాత్యాయని అలంకారంలో సింహవాహనంపై బాలాత్రిపురసుందరీదేవి

త్రిపురాంతకం: దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా త్రిపురాంతకంలోని బాలా త్రిపురసుందరీదేవి ఆలయంలో అమ్మవారు శుక్రవారం కాత్యాయని అలంకారంలో సింహవాహనంపై దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు ఆలయాలకు వచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు. శనివారం కాళరాత్రి అలంకారంలో అమ్మవారికి గజవాహనసేవ నిర్వహించనున్నారు.

సమన్వయంతో రైతులకు సేవలందించాలి



మాట్లాడుతున్న జేసీ కె.శ్రీనివాసులు

ఒంగోలు సెంట్రల్: రైతులకు అవసరమైన సేవలను లక్ష్యం మేరకు అందించటంలో వ్యవసాయ అను బంధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు సూచించారు. కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఆళ్ల రవీంద్రా రెడ్డి మాట్లాడుతూ శనగ సాగుకు ఇస్తున్న సబ్సిడీ విత్తనాల పరిమాణాన్ని, సబ్సిడీ రేటును పెంచేలా చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, కృషి చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రబీ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు త్వరగా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, వాటిపై తీసుకున్న చర్యలు, పీఎం కిసాన్, ఈకెవైసీ, సీసీఆర్‌సీ కార్డుల స్థితిగతులపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపిచంద్, ఏపీఎంపీ పీడీ పీవీ రమణ, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కాలేషా, మత్స్యశాఖ సహాయ సంచాలకులు ఉష, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, మార్క్‌ఫెడ్ డీఎం హరికృష్ణ, ఎల్‌డీఎం అబ్దుల్ రహీం, ఆత్మ పీడీ అన్నపూర్ణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

సేవలకు సలాం..

ఎండా..వానా..పగలూ.. రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తుంటారు పోలీసులు.. పోలీస్ అంటే గంభీరం..తెగువకు.. త్యాగానికి మరో అర్థం.. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం..పంపన్నుల మొదలు.. సామాన్యుడి వరకూ అందరూ సాయం కోసం చూసేది పోలీస్‌నే.. ప్రజల భద్రతకు భరోసా ఇస్తూ సంఘ విద్రోహ శక్తుల నుంచి రక్షించేది పోలీస్.. శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలు త్యాగం చేసిన వీరులు ఎందరో ఉన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ సలాం..చేద్దాం..

- ప్రజలు, ప్రజా ప్రతినిధుల కోసం విధుల్లో ఉండగానే ప్రాణాలు కోల్పోయి
- 1995 నుంచి ఇప్పటి వరకు అమరులైన ఏడుగురు పోలీసులు
- నేడు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేకంగా నివాళి



ఒంగోలులో పోలీసు అమరవీరుల స్థూపం

ఒంగోలు సబర్బన్:

పోలీస్ యూనిఫాం శరీరం మీదకు వచ్చిందంటేనే అదో రకమైన ధీమా. ప్రజలకు తాము అండగా ఉంటామన్న భరోసా...నెత్తిన టోపీ, కాళ్లకు బూట్లు, చేతిలో లాఠీ, శరీరంపై యూనిఫాం...ఇవన్నీ కలగలిస్తేనే పోలీస్. అలాంటిది ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధుల కోసం విధుల్లో ఉండి మరీ ప్రాణాలు వదిలితే.. కర్తవ్యం కోసం ప్రాణాలుపోయినా పర్వాలేదని పోలీసులు ఇస్తున్న మనోధైర్యం ప్రజలకు గుండెనిండా నిబ్బరాన్ని ఇస్తుందనటంలో ఏమాత్రం సందేహం లేదు. జిల్లాలో పోలీస్ విధుల్లో ఉంటూ కర్తవ్య కాంక్షలో ఏడుగురు పోలీసులు అశువులు బాశారు. 1995 నుంచి ఇప్పటి వరకు ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి ప్రజల్లో హీరోలుగా చిరస్థాయిగా మిగిలిపోయారు. వారిని ప్రతి సంవత్సరం స్మరించుకోవటం మనందరి కర్తవ్యం.

సీవీ.రత్నం:



కంభం మండలం పెద్ద నల్లకాలువ గ్రామానికి చెందిన సీవీ రత్నం జిల్లా పోలీస్ విభాగంలోని ఆర్మ్‌డ్ రిజర్వులో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. అనంతరం ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఒంగోలు ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి వద్ద పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తూ వచ్చారు. 1995 డిసెంబర్ 1వ తేదీన ఒంగోలులోని భాగ్యనగర్‌లో ఉన్న ఎంపీ కార్యాలయంలో మాగుంట సుబ్బరామి రెడ్డి ఉన్నారు. అప్పట్లో ఎంపీ వద్దకు వచ్చిన ప్రజలతో, పార్టీ నాయకులతో మాట్లాడుతుండగా నక్సలైట్లు ఎంపీ కార్యాలయంలోకి చొరబడి ఆయనను కిడ్నాప్ చేసే ప్రయత్నం చేయబోయారు. దీంతో సెక్యూరిటీ ఆఫీసర్‌గా ఉన్న సీవీ.రత్నం నక్సలైట్లపైకి తన తుపాకీతో కాల్పులు జరిపారు. నక్సలైట్లు కూడా ఫైర్ ఓపెన్ చేశారు. అప్పట్లో జరిగిన ఎదురు కాల్పుల్లో సీవీ రత్నం అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. నక్సలైట్ల తుపాకీ కాల్పులకు ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి కూడా ప్రాణాలు కోల్పోయారు.

కేపీ.ప్రశాంత రావు:



బేస్తవారిపేట మండల కేంద్రానికి చెందిన కేపీ.ప్రశాంతరావు పుల్లల చెరువు మండలంలోని పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసేవారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2001 జూన్ 3వ తేదీన పుల్లలచెరువు మండలంలోని మర్రివేముల గ్రామంలో ప్రభుత్వ నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి వెళ్లి తిరిగి పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌కు వస్తున్నారు. ఇంతలో మర్రివేముల శివారులో నక్సలైట్లు దాడులు నిర్వహించారు. దాంతో నక్సలైట్ల తుపాకీ కాల్పుల్లో ప్రశాంతరావు ప్రాణాలు కోల్పోయారు.

మోటా ఆంజనేయులు:



కొండపి మండలం పెరిదేపి గ్రామానికి చెందిన మోటా ఆంజనేయులు ఏపీఎస్‌పీ విభాగంలో కానిస్టేబుల్‌గా చేరారు. అనంతరం పదోన్నతిలో భాగంగా వెంకటగిరి ఏపీఎస్‌పీ 9వ బెటాలియన్‌లో జూనియర్ కమాండోగా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు వరకు ఉన్న నక్సలైట్ల ఉద్యమం పేరు, రూపురేఖలు మార్చుకొని మావోయిస్టు ఉద్యమంగా రూపాంతరం చెందింది. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా ఆంధ్ర–ఒడిశా బోర్డర్(ఏఓబీ)లో ఏపీఎస్‌పీ బృందం కూంబింగ్ నిర్వహిస్తోంది. 2008 జూన్ 29వ తేదీన బలిమెలలో పోలీసులకు–మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మోటా ఆంజనేయులు అసువులు బాశారు.



అమరవీరుల స్థూపం వద్ద సెల్యూట్ చేస్తున్న ఎస్పీ మలికాగర్గ్

లీలా శంకర్:



ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరు మండలం రామాయపట్నం గ్రామానికి చెందిన లీలా శంకర్ కూడా మోటా ఆంజనేయులుతో పాటు బలిమెల పోలీస్ ఎదురు కాల్పుల్లో అమరుడయ్యారు. ఇద్దరూ వెంకటగిరి 9వ ఏపీఎస్‌పీ బెటాలియన్‌లో జూనియర్ కమాండోగా విధులు నిర్వర్తిస్తూ వస్తున్నారు. 2008 జూన్ 29న జరిగిన మావోయిస్టుల ఎదురు కాల్పుల్లో మోటా ఆంజనేయులుతో పాటు లీలా శంకర్ కూడా ప్రాణాలు కోల్పోయారు.

అద్దంకి సాల్మన్ కేరీవెస్లీ:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తంతో పాటు దేశమే ఒక్కసారిగా ఉలిక్కిపడేటట్లు జరిగిన దుర్ఘటన అది. ఆ రోజు 2009 సెప్టెంబర్ 2. ఒక్కసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మూగబోయింది. అందుకు ప్రధాన కారణం అప్పటి ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర రెడ్డి మృతి. రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒకేరోజు చిత్తూరు జిల్లాతో పాటు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం కనుమళ్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొనటానికి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వైఎస్సార్ బయలు దేరారు. ఆయనతో పాటు ముఖ్యమంత్రి ప్రత్యేక భద్రతా అధికారిగా ఉన్న ఒంగోలు పట్టణం మిరియాలపాలేనికి చెందిన అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ కూడా ఉన్నారు. హెలీకాప్టర్ అదృశ్యమైందన్న వార్త దావానలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు యావత్ దేశం రాష్ట్రం వైపు చూసింది. ఆ హెలికాప్టర్ ప్రమాదంలో ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్‌తో పాటు అద్దంకి సాల్మన్ కేరీ వెస్లీ కూడా కన్నుమూశారు. వీరితో పాటు ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి ఐఏఎస్ సుబ్రహ్మణ్యం కూడా ప్రాణాలు కోల్పోయారు.

షేక్ మహమ్మద్ రఫీ:



మార్టూరు మండలం కోనంకి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ రఫీ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్‌గా పని చేస్తూ ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చారు. ఒంగోలు ఇస్లాంపేటలో నివాసం ఉంటూ విధులు నిర్వర్తిస్తున్న సమయంలో లైలా తుఫాన్ వచ్చింది. దీంతో అద్దంకి ప్రాంతంలో మహమ్మద్ రఫీకి డ్యూటీ వేశారు. అయితే లైలా తుఫాన్ తాకిడికి అద్దంకి సమీపంలోని నల్లవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఆ ప్రవాహంలో ఆర్టీసీ కండక్టర్ యానాదిరావు వరదలో కొట్టుకుపోతున్నాడు. యానాదిరావును కాపాడే ప్రయత్నంలో వరద ఉధృతిలో దూకారు. దీంతో ఆ ప్రవాహంలో యానాదిరావును కాపాడి ఉధృతి ఎక్కువ కావటంతో మహమ్మద్ రఫీ ఆ వరద తాకిడికి ప్రాణాలు కోల్పోయారు.

ఈ.పవన్ కుమార్:



చీమకుర్తి మండలానికి చెందిన ఈ.పవన్ కుమార్ పోలీస్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. తాళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సమయంలో నూతన ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడిన తరువాత నూతన రాజధాని అమరావతిలోని తుళ్లూరు పరిధిలో బందోబస్తు విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే 2023 మే నెల 24వ తేదీన విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాత్రివేళ పాము కాటుకు గురయ్యారు. వెంటనే సహచర పోలీసులు చికిత్స నిమిత్తం సమీపంలోని వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ పవన్ కుమార్ ప్రాణాలు కోల్పోయారు.

నేడు సంస్మరణ సభ

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకునేందుకు జిల్లా పోలీస్‌శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఒంగోలు నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఎస్పీ మలికా గర్గ్ పర్యవేక్షణలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫేక్ డాక్యుమెంట్లపై ముమ్మర దర్యాప్తు

- సీఎంవో అధికారులను కోరిన ఎమ్మెల్యే బాలినేని
- అవసరమైతే సీబీడీ సహకారం తీసుకోవాలని సీఎంవో ఆదేశాలు
- తప్పుడు కథనాలపై దర్యాప్తు చేపట్టాలని బాలినేని పట్టు
- హుటాహుటిన కలెక్టర్, ఎస్పీలకు సీఎంవోకు పిలుపు
- సీఎంవో వేగవంతంగా స్పందించడంతో గన్‌మెన్లను తిరిగి వెనక్కు తీసుకున్న బాలినేని

ఒంగోలు: ముఖ్యమంత్రి కార్యాలయ అధికారి ధనుంజయరెడ్డితో మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శుక్రవారం భేటీ అయ్యారు. ఒంగోలులో గత పది సంవత్సరాలకుపైగా జరుగుతున్న ఫేక్ డాక్యుమెంట్లు, నకిలీ డాక్యుమెంట్‌ల కుంభకోణం అంశాలపై నిష్పాక్షిక దర్యాప్తు ద్వారా నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా గురువారం సీఎంవోలో భేటీ అయిన అంశాలపై మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారం అయ్యాయని, అందుకు గల కారణం ఏమిటనేది కూడా విచారించాల్సిన అవసరాన్ని వివరించారు. అయితే బాలినేని తెలియజేసిన అంశాలపై సీఎంవో అధికారి ధనుంజయరెడ్డి తక్షణమే కలెక్టర్, ఎస్పీలను సీఎంవోకు పిలిపించుకుని ముగ్గురి సమక్షంలో చర్చించడం, అనంతరం ఒంగోలు నియోజకవర్గ ప్రజలు, నాయకులు బాలినేని భద్రతను దృష్టిలో ఉంచుకుని వెనక్కు పంపిన గన్‌మెన్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఎంవో అధికారులు సూచించడంతో బాలినేని అంగీకరించారు. అలాగే ఈ వ్యవహారాన్ని తొందరగా తేల్చాలని, అవసరమైతే సీబీడీ సహకారాన్ని తీసుకోవాలని సీఎంఓ అధికారులు ఎస్పీకి సూచించినట్టు తెలిసింది.

ఫేక్ డాక్యుమెంట్స్, భూ రిజిస్ట్రేషన్ వివాదాలను ముఖ్యమంత్రి కార్యాలయం అధికారుల దృష్టికి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రధానంగా తీసుకెళ్లారు. ప్రజల్లో అనేక అపోహలు నెలకొన్నాయని, ఈ నేపథ్యంలో వాటన్నింటిపై విచారణ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందంటూ ప్రస్తావించారు. విచారణకు సంబంధించిన అంశాలు కూడా ఎప్పటికప్పుడు తెలుస్తూ ఉండడం ద్వారా ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించగలుగుతామన్నారు. దీనిలో జరుగుతున్న జాప్యం వల్లే తాను మనస్తాపానికి గురయ్యానని, అందువల్లే ముఖ్యమంత్రి కార్యాలయం దృష్టికి సమస్యను తీసుకొచ్చామన్నారు.



ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ఒంగోలు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం, వారిలో నెలకొన్న ఆందోళన తొలగించాలనే ఉద్దేశంతోనే కేవలం పోలీసు డిపార్టుమెంట్లో జరుగుతున్న జాప్యానికి నిరసనగా వారి దృష్టికి సమస్య తీవ్రతను తీసుకుపోయేందుకు గన్‌మన్లను వెనక్కు పంపినట్లు పేర్కొన్నారు. దీనిపై ధనుంజయరెడ్డి కలెక్టర్‌తో, ఎస్పీతో చర్చించారు. విచారణలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు అవసరమైతే సీబీడీ సహకారం కూడా తీసుకోవాలని సీఎంఓ అధికారులు ఎస్పీకి సూచించారు. శుక్ర, శనివారాల్లో సీఎంవో అధికారులతో బాలినేని భేటీ అంశాలపై మీడియాలో వచ్చిన అవాస్తవ కథనాలను సీఎంవో కార్యాలయం కూడా ఖండిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. అంతే కాకుండా తప్పుడు కథనాల అంశాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, దానిపై ఆయన ప్రత్యేక విచారణకు కూడా ఆదేశించినట్లు సీఎంవో అధికారులు బాలినేనికి వివరించారు. అదే విధంగా ఒంగోలులో సుమారు 25 వేలమందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో నిధుల విడుదలపై జరుగుతున్న జాప్యాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షించి అతి త్వరలోనే నిధులు విడుదలచేసి పట్టాల పంపిణీ చేస్తారని తెలిపారు.

ఒంగోలులో ప్రజల చిరకాల వాంఛ అయిన మంచినీటి సరఫరా స్కీము టెండర్లు పూర్తయినా పనులు ప్రారంభం కాకపోవడానికి ఉన్న జాప్యాన్ని కూడా సీఎంవో కార్యాలయం దృష్టికి బాలినేని తీసుకెళ్లారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు బాలినేనికి స్పష్టం చేశారు. కొత్తపట్నం బకింగ్‌హాం‌పై కెనాల్‌పై జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి, ఆర్యవైశ్య ఆరామక్షేత్రం పనులు గురించి చర్చించారు.

ఎక్కువ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి

ఒంగోలు: స్పెషల్ లోక్ అదాలత్ శనివారం నిర్వహిస్తారని, ఈ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.సోమశేఖర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక న్యాయస్థానంలో శుక్రవారం బీమా అధికారులు, న్యాయవాదులతో ఆయన సమీక్షించారు. బీమా పరిహారం చెల్లింపు అధికారులు కొంత పట్టు విడుపుతో వివాదాల పరిష్కారానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యాంబాబు మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్ రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి ఎంఏ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్.ధనలక్ష్మి, వి.గ్రేసీకుమారి సభ్యులుగా బెంచి ఏర్పాటు చేశారన్నారు. ఈ అవకాశాన్ని న్యాయవాదులు, కక్షిదారులు, బీమా అధికారులు ఉపయోగించుకోవాలని సూచించారు.

10,700 మంది ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు

ఒంగోలు: దసరా సందర్భంగా 10,700 మంది ఉద్యోగుల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెలుగులు నింపారని వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,700 మంది కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ సీఎం ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ఈ పరిణామంతో ముఖ్యమంత్రి ఉద్యోగుల పక్షపాతిగా శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ఇందుకు సీఎంకు వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

‘నకిలీ’ మూలాలను గుర్తించండి

- ఇప్పటి వరకు నమోదైన 16 కేసుల్లో దర్యాప్తు ముమ్మరం చేయాలి
- సృష్టికర్తలను వదలొద్దు
- బాధితులకు న్యాయం చేయటమే లక్ష్యంగా ముందుకెళ్లాలి
- సిట్ అధికారుల సమీక్షలో దిశానిర్దేశం చేసిన ఎస్పీ మలికాగర్గ్

ఒంగోలు సబర్బన్: నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపుల సృష్టికర్తలను వెంటనే అరెస్టు చేయాలని ఎస్పీ మలికాగర్గ్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)అధికారులను ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం జిల్లా అదనపు ఎస్పీ (ఏఎస్పీ-క్రైమ్స్) ఎస్‌వీ.శ్రీధర్ రావుతో కలిసి సిట్ అధికారుల బృందంతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు నమోదైన కేసుల సీడీ ఫైళ్లను నిశితంగా పరిశీలించారు. 16 కేసులకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నకిలీ డాక్యుమెంట్లు, స్టాంపుల కేసులో అసలు మూలాలను గుర్తించాలని, ఆ దిశగా దర్యాప్తు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఆ వైపుగా దర్యాప్తు సాగితేనే సత్వరం వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. ఈ కేసుల్లో పోలీస్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. రబ్బరు స్టాంపులు ఎవరు తయారు చేశారన్న కోణంలో దర్యాప్తును ముమ్మరం చేయాలన్నారు. పేర్లు రాయకుండా ఖాళీ స్టాంపులు అమ్మిన స్టాంపు వెండర్లను కూడా నిశితంగా పరిశీలించి వారిని గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. పాత స్టాంపులు అమ్మిన వారిని కూడా గుర్తించాలన్నారు. రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయాలు, మున్సిపాలిటీ, ఒంగోలు నగర పాలక సంస్థ కార్యాలయాల్లో నకిలీల సృష్టికర్తలకు సహకరించిన వారిని వదిలిపెట్టవద్దన్నారు. స్థలాలు, వ్యవసాయ భూములపై రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, డీకే పట్టాలు, డెత్, బర్త్‌తో పాటు ఇతర పత్రాలకు సంబంధించిన వివరాలను ఆయా కార్యాలయాల్లో పరిశీలించాలని కూడా ఆదేశించారు. సర్టిఫికెట్లకు సంబంధించిన వాస్తవ యజమానులను గుర్తించాలన్నారు. ఖాళీ స్టాంపు పేపర్లు ఎంత మందికి అమ్మారో, వారికి ఉన్న లింకులను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మరీ తేల్చాలన్నారు. నిందితులకు శిక్షలు పడేలా దర్యాప్తు ఉండాలని, అంతిమంగా బాధితులకు న్యాయం జరగాలన్నారు. సమీక్షలో ఏఎస్పీ క్రైమ్స్ ఎస్‌వీ.శ్రీధర్ రావు, జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర బాబు, సబ్ రిజిస్ట్రార్ రామకృష్ణ, ఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, ఒంగోలు డీఎస్పీ వి.నారాయణ స్వామి రెడ్డి, దర్శి డీఎస్పీ అశోక్ వర్ధన్, కనిగిరి డీఎస్పీ రామరాజు, సిట్ టీం సీఐలు, ఎస్సైలు ఉన్నారు.



అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ మలికాగర్గ్

నెలాఖరుకు వెలిగొండ రెండో టన్నెల్ పూర్తి

- డిసెంబర్ నాటికి నిర్వాసితులకు ప్యాకేజీ
- దేశం గర్వించేలా సీఎం జగన్ పాలన
- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్

పెద్దారవీడు: వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ ఈ నెల చివరికి పూర్తి చేస్తామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు డిసెంబర్ నాటికి ప్యాకేజి ఇస్తామని, ఆతరువాత ప్రాజెక్టులోకి కృష్ణమ్మ నీళ్ల 5 టీఎంసీలు పరవళ్లు తొక్కుతాయన్నారు. మండలంలోని మద్దలకట్ట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ వారు పొందిన లబ్ధిని తెలియజేస్తూ, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంత్రి మాట్లాడుతూ దేశం గర్వించేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేస్తున్నారని, ప్రజా సంక్షేమ పాలన బాగుండటంతో ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధులు సైతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నారని చెప్పారు. విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. కుల, మతాలకు, పార్టీలతో సంబంధం లేకుండా గ్రామ సచివాలయం, వలంటీర్ల ద్వారా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడం గొప్ప విషయమన్నారు. ప్రజలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న మేలును చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, పచ్చ మీడియాలు లేనిపోని అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. అయితే ప్రజలు వాటిని నమ్మడం లేదన్నారు. కార్యక్రమంలో పెద్దారవీడు, దోర్నాల, యర్రగొండపాలెం మండల పార్టీ కన్వీనర్లు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, గంటా రమణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, సర్పంచ్ గుంటు గాలెమ్మ, మాజీ ఎంపీపీ జడ్డా రాజయ్య, తిరుమలనాథ స్వామి ఆలయ చైర్మన్ దుద్దెల వెంకటరెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వర రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మూల సత్యంరెడ్డి, ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, మూల వెంకటరెడ్డి, మూల శ్రీనివాసరెడ్డి, సొంటి నాగార్జునరెడ్డి, ఒద్దుల లక్ష్మీరెడ్డి, తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి, ఎంపీడీఓ రాజ్‌కుమార్, ఏఈలు రమేష్, రవీంద్రారెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, వల్లెల ఈశ్వరరెడ్డి, కంచర్ల కేశయ్య, నరాల రామచంద్రుడు, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం



మద్దలకట్టలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

పెద్దారవీడు: మండలంలోని మద్దలకట్ట గ్రామం బస్టాండ్ దగ్గర నూతనంగా దివంగత నేత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శక్రవారం ఆవిష్కరించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనం, రూ 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ భవనాలను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సేవలు అందిస్తోందన్నారు.

ఏటీఎం చోరీకి దొంగల విఫలయత్నం



ధ్వంసమైన ఏటీఎంను పరిశీలిస్తున్న ఏఎస్సై మహబూబ్ బేగ్



చోరీకి ప్రయత్నించిన దొంగలు

సింగరాయకొండ: కోఆపరేటివ్ బ్యాంకు ఏటీఎంను లూటీ చేసేందుకు ఇద్దరు దుండగులు విఫలయత్నం చేశారు. ఈ సంఘటన ప్రకాశం జిల్లా సింగరాయకొండలోని సోమరాజుపల్లి రైల్వే గేటు సమీపంలో గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కోఆపరేటివ్ బ్యాంకు ఏటీఎం వద్దకు చేరుకున్న ఇద్దరు దుండగులు తమ వెంట తెచ్చుకున్న పనిముట్లతో ధ్వంసం చేసే ప్రయత్నించారు. మిషన్‌లో నగదు ఉంచే ప్రదేశాన్ని గుర్తించలేక తిరిగి వెళ్లిపోయారు. ఈ తంతు మొత్తం సీసీ కెమెరాలో నిక్షిప్తమైంది. చోరీకి ప్రయత్నించిన ఏటీఎంను బ్యాంకు ఇన్‌చార్జి సీఈఓ సీహెచ్ లక్ష్మీనారాయణ, ఏజీఎం షేక్ జమీల్‌బాషా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని బ్రాంచి మేనేజర్ మాధవకు సూచించారు. ఏఎస్సైలు షేక్ మహబూబ్‌బాషా, షేక్ మహబూబ్ బేగ్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.



వైద్యారోగ్య శాఖకు నకిలీ మకిలి!

- 2020లో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు బట్టబయలు
- విచారణకు ఉన్నతాధికారులతో కమిటీ
- అప్పటి రికార్డులు అప్పగించలేదంటున్న డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి
- రికార్డులు అప్పగించకుండానే బదిలీ చేస్తారా అంటున్న నాటి అధికారులు

ఒంగోలు అర్బన్: వైద్యారోగ్య శాఖలో పలువురు నకిలీ ధ్రువపత్రాలతో ఉద్యోగాలు పొందారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయం సమాచార హక్కు చట్టం ద్వారా బహిర్గతమైనట్లు సమాచారం. నకిలీల వ్యవహారం వెలుగు చూడటంతో వైద్యారోగ్య శాఖలో అలజడి మొదలైనట్లు స్పష్టంగా కనిపిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. 2020లో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు సంబంధించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో అనర్హులను ఎంపిక చేశారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై 2022 మే నెలలో డీఎంహెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన ప్రస్తుత డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి ఆ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో ఉద్యోగ నియామకాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టేందుకు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని శుక్రవారం నియమించినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే విచారణ కమిటీలో వైద్యారోగ్య శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖ అధికారులను నియమించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌ను ప్రస్తుత డీఎంహెచ్‌ఓ కోరనున్నట్లు ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. నకిలీ ఉద్యోగాలకు సంబంధించి విచారణకు సహకరించాలని అప్పటి డీఎంహెచ్‌ఓ నుంచి సూపరింటెండెంట్ వరకు లేఖలు పంపారు. ఇదిలా ఉండగా 2020 నాటి ఉద్యోగ నియామకాల ఫైళ్లు అప్పగించనందున సమగ్ర వివరాలు చెప్పలేకపోతున్నామని డీఎంహెచ్‌ఓ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. 2022 నుంచి కంబైన్డ్ నోటిఫికేషన్ ద్వారా చేపట్టిన ఉద్యోగ నియామకాలకు సంబంధించి అన్ని వివరాలను బహిరంగంగా వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు. అప్పటి అధికారులు మాత్రం ఇందుకు భిన్నంగా స్పందించారు. బదిలీ అయిన తర్వాత రికార్డులు అప్పగించకుండా ఉండటం అనేది జరిగేపని కాదన్నారు. రికార్డులు ఇవ్వకుంటే తదుపరి ఉద్యోగ భర్తీలు ఎలా చేపట్టగలుగుతారని, రోస్టర్ కంటిన్యూటీ ఎలా వస్తుందని ప్రశ్నిస్తున్నారు. రికార్డులు అప్పగించే వరకు బదిలీ అయిన ప్రాంతానికి సర్వీసు రిజిస్టర్ కూడా పంపరని, జీతం ఇబ్బంది లేకుండా కేవలం ఎల్‌పీసీ మాత్రమే ఇస్తారని స్పష్టం చేశారు.

ఆటో స్పేర్ పార్ట్స్ దుకాణంలో చోరీ



చోరీకి గురైన దుకాణం

సింగరాయకొండ: ఆటో స్పేర్‌పార్ట్స్ దుకాణంలో దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన గురువారం అర్ధరాత్రి తర్వాత సింగరాయకొండలోని పాత సంత సమీపంలో చోటుచేసుకుంది. బాధితుడు మురళీకృష్ణ కథనం మేరకు.. స్పేర్ పార్ట్స్ దుకాణం తెరిచేందుకు ఉదయాన్నే చేరుకున్న మురళీకృష్ణ అప్పటికే తాళాలు తీసి ఉండటాన్ని గమనించారు. అనుమానం వచ్చి లోపలికి వెళ్లి పరిశీలించగా రూ.70 వేల నగదు, ల్యాప్‌టాప్, సీసీ కెమెరా హార్డ్ డిస్క్ కనిపించలేదు. వాస్తవానికి అంత డబ్బు దుకాణంలో ఉండేది కాదని, ఓ వ్యక్తికి రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా అతను రాకపోవడంతో గుమస్తా మొత్తం నగదును షాపులోనే ఉంచాడని బాధితుడు చెప్పారు. ఇటీవల టైర్ల దొంగతనానికి ప్రయత్నించి అరెస్టయిన దొంగ బెయిల్‌పై తిరుగుతున్నాడని, గతంలో సీసీ కెమెరాలు బింగిచేవాడని, చోరీ జరిగిన విధానాన్ని బట్టి చూస్తే అతని పనే అయి ఉంటుందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్
- వివాదాస్పద భూమి పరిశీలన

పామూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. స్థానిక అతిథి భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే తనదృష్టికి తీసుకొచ్చిన అనేక సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు.

వివాదాస్పద భూమి పరిశీలన:

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన యడవల్లి మనోహరమ్మ తమకు తన భర్త వారసత్వంగా వచ్చిన అసైన్‌మెంట్‌భూమి సర్వేనంబర్ 76/16లో 15 సెంట్లు, 76/17లో 29 సెంట్లు, 63/4లో 19 సెంట్లు, 63/5లో 18 సెంట్లు మొత్తం 81 సెంట్లు, సెటిల్‌మెంట్ భూమి సర్వేనంబర్ 63/7 లో ఎకరం, మరికొంత భూమిని అదే గ్రామానికి చెందిన పాలపర్తి రమణయ్య, రమణమ్మలు ఆక్రమించి ఆన్‌లైన్ చేయించుకున్నారని గతంలో ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. తాము పొలంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తే వారు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయింది. దీనిపై శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ క్షేత్రస్థాయిలో వివాదాస్పద భూమిని ఫిర్యాదుదారు మనోహరమ్మ, తహసీల్దార్ ఆవుల సురేష్, ఎస్సై కె.సురేష్ యాదవ్‌లతో కలిసి పరిశీలించారు. తక్షణం వివాదాస్పద భూమిలోని ఆక్రమణలు, మట్టిదిబ్బలను, ఇతరాలను తొలగించి భూమిని న్యాయపరంగా యజమానులకు అప్పగించాలని తహసీల్దార్‌కు సూచించారు. అదేవిధంగా ఎటువంటి గొడవలు లేకుండా తగు భద్రత కల్పించాలన్నారు. ఆయన వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్, హ్యూమన్‌రైట్స్ నాయకులు దాసరి బాలకృష్ణ, ఎ.పి.దళిత.రైతుసంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగాని పేతురు, బద్దిపూడి మార్కు, అంచూరి వెంకటరెడ్డి, గంధం భాస్కర్, పోతల రమేష్, పాలేటి ప్రేమ్, కోడిగుంపల నాయబ్‌రసూల్ పలువురు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలకు సత్వర పరిష్కారం

- ఎంప్లాయీస్ గ్రీవెన్స్‌లో జేసీ శ్రీనివాసులు

ఒంగోలు అర్బన్: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన భవనంలో ఎంప్లాయీస్ గ్రీవెన్స్ నిర్వహించారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నుంచి పలు సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా 3వ శుక్రవారం ఎంప్లాయీస్ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగుల సర్వీసు అంశాల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పనిచేస్తున్న ప్రదేశంలో వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఉద్యోగులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించేలా నిబంధనల మేరకు వారికి అవసరాలు తీరుస్తామన్నారు. సీపీఓ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ జాలిరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలి

108 ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెన్నా గాలిరెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు జాయింట్ కలెక్టర్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. 108 అంబులెన్స్‌ల్లో పనిచేస్తున్న ఈఎంటీ, పైలెట్లను వైద్యారోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. మహిళా ఆర్గనైజర్ రత్నకుమారి, స్వర్ణ, పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జేసీ శ్రీనివాసులుకు సమస్యలు తెలియజేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

ఆర్టీసీ బస్సును ఢీకొన్న ట్రాక్టర్

- ప్రమాదానికి పొగే కారణం
- 10 మంది ప్రయాణికులకు గాయాలు



బస్సును ఢీకొన్న ట్రాక్టర్



క్షతగాత్రులను 108లో ఆసుపత్రికి తరలిస్తున్న సిబ్బంది

నాగులుప్పలపాడు: పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తగలబెట్టిన చెత్త నుంచి వచ్చిన పొగ రోడ్డు ప్రమాదానికి కారణమైంది. దట్టమైన పొగ వల్ల ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు కనిపించక ఓ ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో బస్సులోని 10 మంది ప్రయణికులకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదం శుక్రవారం ఉదయం ఉప్పుగుండూరు సమీపంలో చోటుచేసుకుంది. నాగులుప్పలపాడు ఎస్సై తెలిపిన సమాచారం మేరకు.. ఒంగోలు నుంచి ఆర్టీసీ బస్సు చీరాల వెళ్తోంది. ఉప్పుగుండూరు హ్యాపీల్యాండ్ వద్దకు రాగానే అక్కడ రోడ్డు పక్కన తగలబెట్టిన పొగ వల్ల ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు కనిపించకపోవడంతో చినగంజాం వైపు నుంచి ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సులోని 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు తరలించారు. ప్రమాదంపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిబాబు తెలిపారు.

త్రిపురాంతకంలో కలెక్టర్ దంపతుల పూజలు



పూజలు చేస్తున్న కలెక్టర్ దంపతులు

త్రిపురాంతకం: బాలా త్రిపుర సుందరీ దేవి, పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయాల్లో కలెక్టర్ దినేష్‌కుమార్, విజయకృష్ణన్ దంపతులు, సబ్ కలెక్టర్ సేథు మాదవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొనేందుకు త్రిపురాంతకం చేరుకున్న కలెక్టర్ దంపతులకు పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి ఆలయంలో అభిషేకం, అమ్మవారి ఆలయంలో కుంకుమార్చనలో ప్రత్యేక పూజల అనంతరం పండితులు ఆశీర్వచనం అందించారు. ఆలయాల ఈఓ చెన్నకేశవరెడ్డి కుంకుమ, ప్రసాదం అందజేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వి.కిరణ్, డీటీ భ్రమరాంబ, ఆర్ఐ ముకుందహరి, వీఆర్‌ఓ శివలింగయ్య, ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

రేపు జిల్లా స్థాయి తైక్వాండో క్రీడాకారుల ఎంపిక

ఒంగోలు: జిల్లా స్థాయి తైక్వాండో క్రీడాకారుల ఎంపిక ఈ నెల 22న స్థానిక చావలివారి వీధిలోని తైక్వాండో సెంటర్‌లో నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి వైకే శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల వయసు, ఎత్తును బట్టి ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, యూనిఫాంతో హాజరు కావాలని సూచించారు. ఎంపికైన వారు ఈనెల 29న కాకినాడలో నిర్వహించనున్న 21వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

సినిమా తర్వాత సినిమా... ఒకేసారి రెండు లేక మూడు సినిమాలు చేసే హీరోయిన్లు హఠాత్తుగా కొత్త సినిమా సైన్ చేయకపోతే? 'వాట్ నెక్ట్స్' అనే ప్రశ్న ఎదురవుతుంది. ఆ నాయికలు ఇతర భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ డైరీలో తెలుగు సినిమా లేకపోవడం ఫ్యాన్స్‌ని నిరుత్సాహ పరిచే విషయం. ప్రస్తుతం తెలుగులో సినిమా సైన్ చేయని నాయికల గురించి తెలుసుకుందాం.


● అనుష్క ● సమంత ● రకుల్ ● కృతీ శెట్టి

వాట్ నెక్ట్స్

గ్యాప్ లేకుండా...

అటు కమర్షియల్ చిత్రాల్లో హీరోయిన్‌గా, ఇటు లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో ఆకట్టుకున్న అనుష్క జోరు గతంతో పోలిస్తే ప్రస్తుతం తగ్గిందనే చెప్పాలి. ఏడాదికి ఐదారు తెలుగు సినిమాలు చేసిన ఆమె ప్రస్తుతం ఏడాదికి ఒక్క సినిమాతోనే సరిపెట్టుకుంటున్నారు. 2021, 2022లో అయితే అనుష్క కనీసం ఒక్క తెలుగు సినిమాలోనూ నటించలేదు. ఈ ఏడాది నవీన్ పొలిశెట్టి, అనుష్క జంటగా నటించిన 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' సెప్టెంబర్ 7న విడుదలై, హిట్‌గా నిలిచింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇక నాన్‌స్టాప్‌గా సినిమాలు చేస్తానని, తెలుగులో గ్యాప్ లేకుండా ప్రాజెక్ట్స్ కమిట్ అవుతానని అన్నారు అనుష్క. ప్రస్తుతం 'కథనార్– ది వైల్డ్ సోర్సెరర్' చిత్రంతో మలయాళ ఇండస్ట్రీలో అడుగు పెడుతున్నారు. అయితే తెలుగులో కొత్త సినిమా ఏదీ సైన్ చేయలేదు.

సంవత్సరం విరామం

దక్షిణాదిలో స్టార్ హీరోయిన్‌గా దూసుకెళుతున్న సమంత సంవత్సరం పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. 'మయోసైటిస్' వ్యాధి బారిన పడిన ఆమె కొన్నాళ్ల పాటు షూటింగ్స్‌కి దూరంగా ఉంటూ చికిత్స తీసుకుని సినిమాలు చేశారు. ఇక సమంత ఫుల్ స్పీడ్‌తో సినిమాలు చేస్తారని ఆశించిన ఆమె అభిమానుల ఆనందం ఆవిరి అయ్యేట్లు ఏడాది పాటు తాను సినిమాలకు గ్యాప్ ఇస్తున్నట్లు ప్రకటించారు సమంత. మయోసైటిస్ పూర్తి స్థాయి చికిత్స కోసమే సమంత ఈ బ్రేక్ తీసుకున్నారనే వార్తలు వస్తున్నాయి. కాగా విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన 'ఖుషి' చిత్రం సెప్టెంబరు 1న విడుదలై, మంచి హిట్‌గా నిలిచింది. 'ఖుషి' వంటి హిట్ మూవీ తర్వాత సమంత నటించనున్న తెలుగు సినిమా ఏంటి? అన్నదానిపై ఎలాంటి స్పష్టత లేదు. ఇకపోతే హిందీలో సమంత లీడ్ రోల్‌లో నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్, 'చెన్నయ్ స్టోరీస్' (ఇంగ్లీష్–తమిళ్) చిత్రం విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

రెండేళ్లు గ్యాప్

సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారు రకుల్ ప్రీత్‌సింగ్. తెలుగులో వరుస చిత్రాలతో తన సత్తా చాటిన ఈ బ్యూటీ రెండేళ్లుగా ఒక్క తెలుగు సినిమా కూడా చేయకపోవడం విశేషం. క్రిష్ దర్శకత్వం వహించిన 'కొండపొలం' చిత్రంలో నటించారు రకుల్. 2021 అక్టోబర్ 8న ఆ సినిమా విడుదలైంది. ఆ తర్వాత మరో తెలుగు సినిమా చేయలేదు రకుల్. బాలీవుడ్‌కి పరిమితమై వరుసగా హిందీ సినిమాలు చేస్తున్నారామె. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో 'ఐ లవ్ యు', 'మేరీ పత్నీ కా రీమేక్' చిత్రాలతో పాటు తమిళంలో 'ఆయలాన్, ఇండియన్ 2' చిత్రాలు చేస్తున్నారు. అయితే రెండేళ్లుగా కనీసం ఒక్క తెలుగు సినిమా కూడా చేయకపోవడంతో ఆమె ఫ్యాన్స్ నిరుత్సాహపడుతున్నారు. కనీసం వచ్చే ఏడాది అయినా ఈ బ్యూటీ తెలుగులో తన జోరు చూపిస్తారేమో చూడాలి.

కొత్త సినిమా ఎప్పుడు?

తెలుగు పరిశ్రమలోకి 'ఉప్పెన'లా దూసుకొచ్చారు కృతీ శెట్టి. తొలి సినిమా 'ఉప్పెన '(2021) తో బేబమ్మగా తెలుగు ప్రేక్షకుల మనసులను దోచారీ బ్యూటీ. గత ఏడాది (2022) కృతీ శెట్టి నటించిన 'బంగార్రాజు, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' సినిమాలు రిలీజయ్యాయి. ఈ ఏడాది ఆమె నటించిన తెలుగు చిత్రం 'కస్టడీ' ఒక్కటే రిలీజ్ అయింది. ఆ చిత్రం విడుదలై ఆర్నెల్లు దాటినా మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కృతి. తెలుగులో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం మలయాళంలో 'అజయంతే రండం మోషణం', తమిళంలో 'జెనీ' సినిమాలు చేస్తున్నారు. మరి.. కృతీ డైరీలో కొత్త తెలుగు సినిమా చేరేది ఎప్పుడు?

ఈ ఏడాది 'దసరా, భోళా శంకర్' సినిమాలతో ప్రేక్షకులను అలరించారు కీర్తీ సురేశ్. ఆ చిత్రాల తర్వాత మరో తెలుగు సినిమా అంగీకరించని కీర్తి తమిళంలో నాలుగు సినిమాలు చేస్తున్నారు. ఆమె నటించనున్న తదుపరి తెలుగు సినిమా ఏంటి? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది. అదే విధంగా గత ఏడాది విడుదలైన 'ఆచార్య' సినిమా తర్వాత మరో తెలుగు సినిమా ఒప్పుకోలేదు పూజా హెగ్డే. మహేశ్‌బాబు 'గుంటూరు కారం'లో హీరోయిన్‌గా ఎంపికైనా ఎందుకనో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారీ బ్యూటీ. అలాగే 'నన్ను దోచుకుందువటే' (2018) సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన నభా నటేశ్ ఆ తర్వాత వరుసగా తెలుగు చిత్రాలు చేశారు. అయితే 'మాస్ట్రో' (2021) తర్వాత ఇప్పటివరకూ ఆమె మరో తెలుగు సినిమాపై ఎలాంటి సమాచారం లేదు. అదే విధంగా మెహరీన్, నిధీ అగర్వాల్, అనూ ఇమ్మాన్యుయేల్ వంటి హీరోయిన్ల జోరు కూడా తెలుగులో తగ్గింది. మెహరీన్ ఈ ఏడాది 'స్పార్క్' (తెలుగు–తమిళ్) లో నటిస్తున్నారు. ఆ తర్వాత ఆమె నటించే తెలుగు సినిమాపై క్లారిటీ లేదు. అలాగే ఈ ఏడాది ఏప్రిల్‌లో రిలీజైన 'రావణాసుర' చిత్రం తర్వాత అనూ ఇమ్మాన్యుయేల్ ఏ తెలుగు సినిమాలోనూ నటించడం లేదు. అలాగే నిధీ అగర్వాల్ చేతిలోనూ 'హరి హర వీరమల్లు' మినహా మరో తెలుగు సినిమా లేదు. ఈ సినిమా ఎప్పుడో ఒప్పుకున్నారామె. అయితే షూటింగ్ ఆలస్యం అవుతోంది. ఈ చిత్రం తర్వాత వేరే ఏ తెలుగు సినిమా కూడా ఆమె కమిట్ కాలేదు.


● కీర్తీ సురేశ్ ● పూజా హెగ్డే ● నభా నటేశ్ ● నిధి అగర్వాల్ ● మెహరీన్ ● అనూ ఇమ్మాన్యుయేల్


● అశోక్ వర్ధన్, సునీల్ బలుసు, విజయశాంతి, కల్యాణ్ రామ్, సయీ మంజ్రేకర్, ప్రదీప్ చిలుకూరి

కొత్త సినిమా షురూ

కల్యాణ్ రామ్ హీరోగా కొత్త సినిమాకి కొబ్బరికాయ కొట్టారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. నటి విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్న ఈ సినిమా శుక్రవారం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి మురళీ మోహన్ కెమెరా స్విచ్చాన్ చేయగా, విజయశాంతి క్లాప్ కొట్టారు. ముప్పా వెంకయ్య చౌదరి స్క్రిప్ట్‌ని దర్శకునికి అందించారు. ''భారీ బడ్జెట్, అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందుతున్న చిత్రమిది. కల్యాణ్ రామ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. ఆయన కెరీర్‌లో ఈ సినిమా ఓ మైలురాయిగా నిలిచిపోతుంది. త్వరలోనే ఇతర నటీనటులు, పూర్తి వివరాలను తెలియజేస్తాం'' అన్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంగీతం: బి. అజనీష్ లోక్‌నాథ్, కెమెరా: సి. రామ్ ప్రసాద్.

అనుకున్నవన్నీ జరగవు


● 'అల్లరి' నరేశ్, శ్రీరామ్

శ్రీరామ్ నిమ్మల, కలపాల మౌనిక జంటగా నటించిన చిత్రం 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని'. జి. సందీప్ దర్శకత్వంలో శ్రీ భరత్ ఆర్ట్స్ సంస్థ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 3న రిలీజ్ కానుంది. ఈ చిత్రం పోస్టర్‌ను హీరో 'అల్లరి' నరేశ్ విడుదల చేసి, మాట్లాడుతూ– ''పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. నేను నటించిన 'సిల్లీ ఫెలోస్' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసిన సందీప్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవడం ఆనందంగా ఉంది'' అన్నారు. జి. సందీప్ మాట్లాడుతూ– ''క్రైమ్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రమిది. కామెడీని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారు'' అన్నారు. ''నరేశ్‌గారు క్రైమ్, కామెడీ జానర్ చిత్రాలు ఎన్నో చేశారు. మా టైటిల్ లాంచ్ చేయడానికి ఆయనే కరెక్ట్ అనిపించింది'' అన్నారు శ్రీరామ్ నిమ్మల. ఈ చిత్రానికి కెమెరా: చిన్నా రామ్, జీవీ అజయ్, సంగీతం: గిడియన్ కట్ట, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బీవీ నవీన్.

బేబి కాంబో రిపీట్


● ఆనంద్, వైష్ణవీ చైతన్య

'బేబి' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవీ చైతన్య కాంబినేషన్‌లో మరో సినిమా రూపొందనుంది. 'బేబి' చిత్ర దర్శకుడు సాయి రాజేశ్ ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా రవి నంబూరి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్‌పై ఎస్‌కేఎన్, సాయి రాజేశ్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ''ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. త్వరలోనే షూటింగ్ మొదలవుతుంది. వచ్చే వేసవిలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్, కెమెరా: బాల్ రెడ్డి, సహనిర్మాత: ధీరజ్ మొగిలినేని.

స్థానిక వార్తలు

అభివృద్ధి, సంక్షేమమే సీఎం లక్ష్యం


ఉప్పలపాడులో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ

- మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి
- ఉప్పలపాడులో గడప గడపకు మన ప్రభుత్వం


ఉప్పలపాడులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ

పొదిలి రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. పొదిలి మండలంలోని ఉప్పలపాడులో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డితో శుక్రవారం రాత్రి కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కుల, మత, పార్టీ భేదం లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ధ్యేయమన్నారు. పాదయాత్రలో ప్రజలు ఇచ్చిన హామీలను ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నవరత్నాల పథకాల్లో పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లు, రైతులకు ఆర్బీకేల ద్వారా రైతు భరోసా, సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, చదువుకునే పిల్లల కోసం అమ్మ ఒడి, విద్యా కానుక, వసతి దీవెన అందిస్తున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకుల దయ ఉంటేనే పేదలకు సంక్షేమ పథకాలు అందేవని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎలాంటి సిఫార్సులు లేకుండానే అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుంటే ప్రతిపక్ష నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

ఘన స్వాగతం పలికిన ప్రజలు:
గడప గడపకు వచ్చిన అధికారులు, ప్రజా ప్రతినిధులకు గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక నాయకులు ఉలవా గోపి, సర్పంచ్ గుంటూరి యేసోబు ఆధ్వర్యంలో బాణా సంచా కాల్చుతూ మేళతాళాలతో, శాలువ కప్పి, పూలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. అనంతరం ఎమ్మెల్యే గడప గడపకు వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కో కుటుంబానికి ఏమేర లబ్ధి చేకూరిందో వివరించే బుక్‌లెట్ అందజేశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగ్గా తాగునీరు, సైడుకాలువల సమస్య ఉందని తెలపగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.


గ్రామ సచివాలయం, ఆర్బీకే ప్రారంభం:
పొదిలి మండలంలోని ఉప్పలపాడులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం భవనాలను కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డితో కలసి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నవరత్నాలను ప్రజలకు చేరువ చేయడానికి సచివాలయ వ్యవస్థ రూపొందించారన్నారు.

గ్రామంలో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీడీవో పీ శ్రీకృష్ణ, ఈఓఆర్డీ కృష్ణ, పీఆర్ ఏఈ మస్తాన్, విద్యుత్ ఏఈ చిన అంకబాబు, నాయకులు పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్ బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్లు గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, గూడూరి వినోద్, పేరం సుభాష్ చంద్రబోస్‌రెడ్డి, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాసులు, మందలపు శ్రీనివాసులు రెడ్డి, వార్డు అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


దర్శిలో సరస్వతీదేవి అలంకారంలో దుర్గాభవాని అమ్మవారు


సింగరాయకొండలో వాగ్దేవి అలంకారంలో చెట్టుమహాలక్ష్మమ్మ అమ్మవారు


పెద్దదోర్నాలలో చదువుల తల్లి అలంకారంలో వాసవీ మాత


మార్కాపురంలో విద్యాలక్ష్మి అలంకారంలో వాసవీమాత

వాగ్దేవీ వందనం

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జిల్లాలో వైభవంగా సాగుతున్నాయి. చదువుల తల్లి సరస్వతీదేవి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం ఉన్న శుక్రవారం శక్తిరూపిణిని హంస వాహనంపై వీణాపాణియై వాగ్దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. సరస్వతీ హోమాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

- సాక్షి నెట్‌వర్క్


ఒంగోలు సంతపేట సాయిబాబా ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు


కొప్పోలులోని ప్రసన్నచెన్నకేశవస్వామి ఆలయంలో సరస్వతీదేవి అలంకారం


బేస్తవారిపేటలో చదువులతల్లి సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత


ఒంగోలులోని అచలానంద ఆశ్రమంలో సరస్వతీదేవి అలంకారంలో గోవిందమాంబ


చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో సరస్వతీదేవి అలంకారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.సి.నెం.ఙ2/2457/2022 తేది: 19.10.2023

ఫారము - 7

(విభాగం 19(1) మరియు నియమము 25 (1) మేరకు)

(భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013 (నెం: 30/2013)

డిక్లరేషను

ఈ క్రింద షెడ్యూల్‌లో నిర్దిష్టపరచిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం, రావూరు గ్రామములో ఉన్న భూముల విస్తీర్ణము **ఎ.951.77** సెంట్లు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి / పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తి గల వ్యక్తుల అక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్‌లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టరు వారు తృప్తి చెంది ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు భూసేకరణకు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013లోని విభాగము 19(1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

డిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం **ఎ.951.77 ఎకరములు** గల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి / పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం 2013లోని విభాగము 19(1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు ప్రకటించుచున్నారు. సదరు భూములకు సంబంధించిన ప్లానును శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పనివేళలలో, పని దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు — మండలము : గుడ్లూరు — గ్రామము : రావూరు

క్రమ సం.	సర్వే నెం.	పూర్తి విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం (ఎకరాలు)	భూమి రకం	సంబంధిత అసామి పేరు మరియు పట్టాదారు చిరునామా (పట్టాదారు/అనుభవదారు)	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడముల మరియు ఇతర ముల వివర ములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	32-1	1.64	1.0100	పట్టా	రాపాని చెంచమ్మ (వెంకట సుబ్బయ్య)	25	35	33,34, 612	38	చిన్నచేపల చెరువు
2			0.6300		అయ్యలవెంకట క్రిష్ణ (యానాది)	25	35	33,34, 612	38	చిన్నచేపల చెరువు
3	35	0.71	0.1300	పట్టా	అయ్యలవెంకట క్రిష్ణ (యానాది)	32	36	33,34, 612	37	చిన్నచేపల చెరువు
4			0.5800		ఇతరులు	32	36	33,34, 612	37	చిన్నచేపల చెరువు
5	36	0.28	0.2800	పట్టా	ఇతరులు	35	53	615	37	చిన్నచేపల చెరువు
6	52	6.84	6.8400	పట్టా	ముప్పరాజుమధు సూదనరావు (చిన వెంకటసుబ్బయ్య)	37	54	53	39,51	చిన్నచేపల చెరువు
7	53	1.74	0.2000	పట్టా	పోలారెడ్డిగారి భూషణం రెడ్డి (నాగిరెడ్డి)	37	54	36,615	52	చిన్నచేపల చెరువు
8			1.5400		ముప్పరాజుమధు సూదనరావు (చిన వెంకటసుబ్బయ్య)	37	54	36,615	52	చిన్నచేపల చెరువు
9	54	7.31	3.6600	పట్టా	చాపలబాలాజీ (పెద రాఘవులు)	52,53	55	615	51	చిన్నచేపల చెరువు
10			3.6500		యం.సురేష్(మణి)	52,54	55	615	51	చిన్నచేపల చెరువు
1056			0.9300		గొల్లమూడి సుబ్బారెడ్డి (అదిరెడ్డి)	474	499	476	459	జామాయిల్ ఖాళీస్థలం
1057	477	1.29	0.3225	పట్టా	దావల ఈశ్వరమ్మ (సుబ్బారామయ్య)	478,479	98	481	476	ఖాళీస్థలం
1058			0.3225		దావల నాగరాజ్యం (నారాయణ)	478,479	98	481	476	
1059			0.3225		దావల సోమమ్మ (బ్రహ్మయ్య)	478,479	98	481	476	
1060			0.3225		దావల వెంకటేశ్వర్లు (వెంకటరామయ్య)	478,479	98	481	476	
1061	478	2.88	0.2900	పట్టా	మండి శేషగిరిరావు (వెంకటసుబ్బయ్య)	467	477	479	472, 473,474	జామాయిల్
1062			1.1400		దావల వెంకట నర్సింహారావు (వెంకటసుబ్బయ్య)	467	477	479	472, 473,474	జామాయిల్
1063			0.2900		మండి పూర్ణచంద్రరావు (ఆదెయ్య)	467	477	479	472, 473,474	జామాయిల్
1064			0.1450		మండి కోటయ్య (వెంకటేశ్వర ప్రసాద్)	467	477	479	472, 473,474	జామాయిల్
1065			0.1450		మండి మురళీకృష్ణ (వెంకటేశ్వర ప్రసాద్)	467	477	479	472, 473,474	
1066			0.3000		ఇతరులు	467	477	479	472, 473,474	జామాయిల్
1067			0.5700		మండి వేణుగోపాల్‌రావు (శేషయ్య)	467	477	479	472, 473,474	
1068	482	5.42	1.0350	పట్టా	చెంచురెడ్డి సుబ్బారెడ్డి (వెంకటసుబ్బయ్య)	483	481	485,486	481	చిన్నచేపల చెరువు
1069			0.5200		కాకర్ల చైతన్య (కృష్ణారావు)	483	481	485,486	481	చిన్నచేపల చెరువు
1070			0.8300		దేవూరి ప్రభాకరరావు (కోటేశ్వరరావు)	483	481	485,486	481	చిన్నచేపల చెరువు
1071			0.8300		గణేష గంగిరెడ్డి (అకిరెడ్డి)	483	481	485,486	481	చిన్నచేపల చెరువు, ఇల్లు
1072			1.5800		కాకర్లపూడి శేషేంద్ర కుమార్ (యానాద్రిరాజు)	483	481	485,486	481	చిన్నచేపల చెరువు
1073			0.6250		పసుగంటి కనక వరలక్ష్మి (మల్లేశ్వరరావు)	483	481	485,486	481	చిన్నచేపల చెరువు
1074	483	6.81	0.5000	పట్టా	పాటిపాటి శ్రీకాంత్ బాబు (వెంకటయ్య)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1075			0.5150		కాకర్ల చైతన్య (కృష్ణారావు)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1076			1.6200		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1077			1.7400		కాకర్లపద్మ (కృష్ణారావు)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1078			0.8150		ఇతరులు	484	482	485	480	చిన్నచేపల చెరువు ఇల్లు, చెట్లు
1079			0.8100		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1080			0.4050		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1081			0.4050		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	482	485	480	చిన్నచేపల చెరువు
1082	484	9.25	2.9700	పట్టా	ఏండేటి సుబ్బారావు (రామచంద్రయ్య)	496,495	483,485	487	480	చిన్నచేపల చెరువు
1083			0.4200		సన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజాలయ్య)	496,495	483,485	487	480	చిన్నచేపల చెరువు
1084			1.2000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	496,495	483,485	487	480	చిన్నచేపల చెరువు
1085			0.9900		కొమరిక వేములస్వామి (శేషయ్య)	496,495	483,485	487	480	చిన్నచేపల చెరువు
1086			0.9900		కొమరిక నర్సింహా (శేషయ్య)	496,495	483,485	487	480	చిన్నచేపల చెరువు
1087			2.6800		ఇతరులు	496,495	483,485	487	480	చిన్నచేపల చెరువు
1088	485	6.84	0.8200	పట్టా	పాటిపాటి శ్రీకాంత్ బాబు (వెంకటయ్య)	484	486	487	483,482	చిన్నచేపల చెరువు
1089			1.3000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నచేపల చెరువు
1090			1.8200		పసుగంటి శ్రీ వరలక్ష్మి (మల్లేశ్వరరావు)	484	486	487	4,83,482	చిన్న షెడ్
1091			0.6000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నచేపల చెరువు
1092			0.3000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నచేపల చెరువు
1093			0.3000		గోపాలకృష్ణ ఎంటర్ ప్రైజెస్ మేనేజింగ్ పార్టనర్ (ప్రతి సంజయ్‌కుమార్)	484	486	487	483,482	చిన్నచేపల చెరువు
1094			1.7000		పాటిపాటి శ్రీకాంత్ బాబు (వెంకటయ్య)	484	486	487	483,482	చిన్నచేపల చెరువు

(మిగతా 10వ పేజీలో...)

(...9వ పేజీ తరువాయి)

1095	486	7.72	7.7200	పట్టా	కాకర్లపూడి శేషాద్రికుమార్ (యాదాదిరాజు)	485	84,83, 82	81,487	482, 481,96	చేపల చెరువు
1096	494	1.5	0.5500	పట్టా	కవర్తపు లక్ష్మీప్రసాదరావు (వెంకటకృష్ణయ్య)	493	497,495	492	499	చేపల చెరువు
1097			0.5000		కవర్తపు సుధాకరరావు (వెంకటకృష్ణయ్య)	493	497 ,495	492	499	చేపల చెరువు
1098			0.4500		ఇతరులు	493	497 ,495	492	499	చేపల చెరువు
1099	495	2.13	1.2800	పట్టా	సన్నిబోయిన చిన్నరామలింగయ్య (ఎర్రజలయ్య)	494	484	492	497,496	చేపల చెరువు ఖాళీస్థలం
1100			0.3300		లక్ష్మం రాజు సుశీలమ్మ (వెంకటేనరసరాజు)	494	484	492	497,496	
1101			0.1700		కొమరిక వేములస్వామి (శేషయ్య)	494	484	492	497,496	
1102			0.1700		కొమరిక నరసింహం (శేషయ్య)	494	484	492	497,496	
1103			0.1800		ఇతరులు	494	484	492	497,496	
1104	496	3.45	3.4500	పటా	సన్నిబోయిన చిన్నరామలింగయ్య (యర్రజాలయ్య)	498, 497	484	495	480	చేపల చెరువు
1105	497	1.59	1.5900	పట్టా	లక్ష్మంరాజు సుశీలమ్మ (వెంకట నరసరాజు)	499, 494	496	495	498	చేపల చెరువు
1106	498	2.10	2.1000	పట్టా	ఇతరులు	502 ,499	496	497	480	ఖాళీస్థలం
1107	499	3.96	3.9600	పట్టా	ఇతరులు	500,	498 493	494 497	502	జామాయిల్, బావి
1108	500	0.27	0.2700	పట్టా	లక్ష్మంరాజు సుశీలమ్మ (వెంకట నరసరాజు)	501	499	493	502	ఖాళీస్థలం
1109	502	2.90	2.9000	పట్టా	లక్ష్మంరాజు సుశీలమ్మ (వెంకట నరసరాజు)	503, 501	498	500 , 499	480 , 459	ఖాళీస్థలం
1110	506	2.18	0.1800	పట్టా	జడసుబ్బారావు (నారయ్య)	516	505	507,508, 503	383	
1111			0.0950		జడశ్రీనివాసులు (సుబ్బయ్య)	516	505	507,508, 503	383	
1112			0.0950		జడభాస్కర్ (సుబ్బయ్య)	516	505	507,508, 503	383	
1113			0.0950		జడవెంకటేశ్వర్లు (సుబ్బయ్య)	516	505	507,508, 503	383	
1114			0.2725		జడకోటేశ్వర రావు (సుబ్బులు)	516	505	507,508, 503	383	
1115			0.2725		జడకోటేశ్వర రావు (వెంకట్రామయ్య)	516	505	507,508, 503	383	
1116			0.2725		జడశ్రీనివాసులు (వెంకటేశ్వర్లు)	516	505	507,508, 503	383	
1117			0.2725		జడకోటేశ్వర రావు (యలమందయ్య)	516	505	507,508, 503	383	
1118			0.2725		జడనాగేశ్వర రావు (కోటిలింగం)	516	505	507,508, 503	383	
1119			0.1850		జడకోటేశ్వర రావు (నారయ్య)	516	505	507,508, 503	383	
1120			0.1675		ఇతరులు	516	505	507,508, 503	383	
1121	512	1.82	0.3000	పట్టా	కొక్కిలగడ్డ వెంకటేశ్వర్లు (నాంచారయ్య)	510, 511, 515	491, 492	513	503	చేపల చెరువు-2
1122			0.6550		బందారు ఉదయవాణి (రాధా కృష్ణయ్య)	510 ,511, 515	491, 492	513	503	
1123			0.6550		బందారుమనోరమ (నరసింహం)	510 .511, 515	491 492	513	503	
1124			0.2100		చింతగింజలశ్రీనివాస్ (మాల్యాద్రి)	510 ,511, 515	491 492	513	503	
1125	513-1	1.76	1.7600	పట్టా	కొక్కిలగడ్డ వెంకటేశ్వర్లు (నాంచారయ్య)	514	491	48	515 512	చేపల చెరువు
1126	513-4	0.04	0.0200	పట్టా	బందారు ఉదయవాణి (రాధా కృష్ణయ్య)	514	491	48	515,512	చేపల చెరువు
1127			0.0200		బందారు మనోరమ (నరసింహం)	514	491	48	515,512	చేపల చెరువు
1128	517	2.18	0.5450	పట్టా	కొనగేపోగులరమేష్ (రాజు)	511	513,514	516	512	మామిడి
1129			0.5450		కొనగేపోగులలితమ్మ (ప్రభాకర రావు)	511	513 ,514	516	512	మామిడి
1130			1.0900		జమ్ముకావమ్మ (శ్రీరాములు)	511	513,514	516	512	మామిడి
1131	523	1.25	1.2500	పట్టా	కొమరిక తిరుపతమ్మ (నాగభూషణం)	524	522	48	525	
1132	525	3.90	2.6000	పట్టా	పొన్నాతివెంకట సుబ్రమణ్యం (వెంకట సుబ్బయ్య)	526	521,522	524 ,523	521	మామిడి
1133			0.7200		కొమరిక తిరుపతమ్మ (నాగభూషణం)	526	521 , 522	524 , 523	521	మామిడి
1134			0.5800		ఇతరులు	526	521,522	524,523	521	మామిడి
1135	527	3.45	0.7200	పట్టా	అలహరిశ్రీకాంత్ (రామారావు)	599	528	520	5,77,578	
1136			0.6050		బొచ్చువెంకట కృష్ణ (మల్లయ్య)	599	528	520	5,77,578	
1137			0.6050		బొచ్చుశ్రీనివాసులు (ముత్యాలు)	599	528	520	5,77,578	
1138			0.5100		రాపానిమస్తానమ్మ (లక్ష్మయ్య)	599	528	520	5,77,578	
1139			1.0000		జమ్మురమణమ్మ	599	528	520	5,77,578	
1140			0.0100		ఇతరులు	599	528	520	5,77,578	
1141	528	4.81	1.4200	పట్టా	చావలదేవదానం (సోమయ్య)	5,27,577	5,29,571	520	576	
1142			1.0000		పిగిలియనారమ్మ (ఓరుగల్లు)	5,27,577	5,29,571	520	576	
1143			0.4000		ధన్యాసిమాల్యాద్రి (వెంకటయ్య)	5,27,577	5,29,571	520	576	
1144			0.3950		ధన్యాసిపోలయ్య (వెంకటయ్య)	5,27,577	5,29,571	520	576	
1145			0.3950		ధన్యాసిసుబ్బారావు (వెంకటయ్య)	5,27,577	5,29,571	520	576	
1146			0.5000		యనమలమహేశ్వరరావు (మాలకొండయ్య)	5,27,577	5,29,571	520	576	
1147			0.3500		యనమలరామయ్య (మాలకొండయ్య)	5,27,577	5,29,571	520	576	
1148			0.3500		యనమలమధు మోహనరావు (మాలకొండయ్య)	5,27,577	5,29,571	520	576	
1149	529-1	0.80	0.1350	పట్టా	చిట్టిబోయిన కోటేశ్వర రావు (కోటయ్య)	528	530	520	5,70,571	
1150			0.5300		ఇతరులు	528	530	520	5,70,571	
1151			0.1350		యనమల మహేశ్వర రావు (మాలకొండయ్య)	528	530	520	5,70,571	
1152	529-2	2.53	0.3600	పట్టా	చిట్టిబోయినకోటేశ్వర రావు (కోటయ్య)	528	530	520	5,70,571	
1153			0.4800		చిట్టిబోయినకామమ్మ (కోటేశ్వరరావు)	528	530	520	5,70,571	
1154			0.3700		జమ్ముఓబులు (సుబ్బారాయుడు)	528	530	520	5,70,571	
1155			0.8400		యనమలమహేశ్వరరావు (మాలకొండయ్య)	528	530	520	5,70,571	
1156			0.4800		ఇతరులు	528	530	520	5,70,571	
1157	530	4.88	0.6500	పట్టా	మతకలవనమ్మ (శ్రీరాములు)	5,29,570	531	520	562	
1158			0.7300		మున్నాఆనంద (శివరాం)	5,29,570	531	520	562	
1159			0.9000		పిగిలియనారమ్మ (ఓరుగల్లు)	5,29,570	531	520	562	
1160			0.3200		ధన్యాసిరాములు (సుబ్బారావు)	5,29,570	531	520	562	
1161			0.3200		ధన్యాసికొండలరావు (సుబ్బారావు)	5,29,570	531	520	562	
1162			0.3200		ధన్యాసిసుధాకరావు (సుబ్బారావు)	5,29,570	531	520	562	
1163			0.3000		ఒబ్బనబోయినకొండ బాబు (మాలకొండయ్య)	5,29,570	531	520	562	
1164			0.3200		ఒబ్బనబోయినమహేశ్వర రావు (మాలకొండయ్య)	5,29,570	531	520	562	
1165			0.3200		ఒబ్బనబోయిన మధుసూదనరావు (మాలకొండయ్య)	5,29,570	531	520	562	
1166			0.7000		మతకలవనమ్మ (శ్రీరాములు)	5,29,570	531	520	562	
1167	531	1.82	0.6200	పట్టా	ఒబ్బనబోయినకొండ బాబు (మాలకొండయ్య)	530	532	520	561	
1168			0.6000		ఒబ్బనబోయిన మహేశ్వరరావు (మాలకొండయ్య)	530	532	520	561	
1169			0.6000		ఒబ్బనబోయిన మధుసూదనరావు (మాలకొండయ్య)	530	532	520	561	
1170	533	1.51	1.5100	పట్టా	మండేవెంకట సాయికుమార్ (వెంకటరమణయ్య)	532	534	521	561	
1171	534	3.36	0.0800	పట్టా	జాలికరుణకుమార్ (మల్.కె.వాల్ ఫ్రాంక్లిన్)	533	535	520	561	
1172			1.0000		తోటకూరపద్మజ (వెంకట వర ప్రసాద్)	533	535	520	561	
1173			0.5000		రాపానిపద్మ (వెంకటేశ్వర్లు)	533	535	520	561	
1174			1.0000		మండేవెంకట సాయికుమార్ (వెంకటరమణయ్య)	533	535	520	561	
1175			0.4400		జాలికరుణకుమార్ (మల్.కె.వాల్ ఫ్రాంక్లిన్)	533	535	520	561	
1176			0.3400		జాలిమధుగ్రేస్ బిన్ (జోసఫ్)	533	535	520	561	
1177	540-1	1.40	1.4000	పట్టా	ఇతరులు	539,541	382,516	519	541,542	మామిడి
1178	541	0.84	0.8400	పట్టా	కొమరికకోటయ్య (రామయ్య)	539	540	540	542	మామిడి
1179	546	3.67	0.7000	పట్టా	జడశ్రీనివాసులు (సుబ్బయ్య)	561	549	543,545	547	సపోట
1180			0.7000		జడభాస్కర్ (సుబ్బయ్య)	561	549	543,545	547	
1181			0.3500		జడవెంకటేశ్వర్లు (సుబ్బయ్య)	561	549	543,545	547	
1182			0.4500		వేల్పులమధు (మునలయ్య)	561	549	543,545	547	
1183			0.5500		జడసురేష్ (వెంకటేశ్వర్లు)	561	549	543,545	547	
1184			0.4600		ఇతరులు	561	549	543,545	547	
1185			0.4600		వేల్పులఓబులు (మునలయ్య)	561	549	543,545	547	
1186	547	1.00	0.5000	పట్టా	జమ్ముఆదిలక్ష్మి (వెంకటేశ్వర్లు)	561	549	546	548	
1187			0.5000		జమ్ముశ్రీను(ముత్యాలు)	561	549	546	548	
1188	551	5.12	4.0600	పట్టా	సన్నిబోయిన వెంకట రత్నమ్మ (నాగభూషణం)	552 553	550, 549	561, 548	550, 629	బావి-2
1189			1.0600		ఇతరులు	552,553	550,549	561,548	550,629	
1190	552	13.64	0.8450	పట్టా	చల్లాశేషయ్య (పెద కోటయ్య)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1191			0.8500		చల్లావేములస్వామి (కోటేశ్వరరావు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1192			0.8450		చల్లాకాంతమ్మ (రాములు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1193			1.0925		చిలకపాటిశ్రీనివాసులు (ఆదినారాయణ)	556,555 554	551	553	629	జామాయిల్ మామిడి
1194			1.0925		చిలకపాటిఅంజమ్మ (ఆదినారాయణ)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1195			1.0900		సన్నిబోయిననాగరాజు (నాగభూషణం)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1196			2.8800		నల్లాప్రమీల (కోటేశ్వరరావు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1197			1.0950		చల్లాసావిత్రమ్మ (అవుల వెంకటేశ్వర్లు)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1198			1.0000		గొల్లపోలుశ్రీకాంత్ (వెంకట కృష్ణయ్య)	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1199			0.4600		ఇతరులు	556,555, 554	551	553	629	జామాయిల్ మామిడి
1200			2.3900		బొజ్జాశ్రీనివాసులు (వెంకయ్య)	556,555,	551	553	629	జామాయిల్ మామిడి
1201	553-1	1.10	0.9500	పట్టా	సన్నిబోయినవెంకట రత్నమ్మ (నాగభూషణం)	554	551	561	552	
1202			0.1500		ఇతరులు	554	551	561	552	
1203	553-2	3.40	1.7500	పట్టా	సన్నిబోయినవెంకట రత్నమ్మ (నాగభూషణం)	554	551	561	552	
1204			0.8500		మండేపూర్ణచంద్రరావు (ఆదేయ్య)	554	551	561	552	
1205			0.8000		ఇతరులు	554	551	561	552	
1206	556	0.95	0.9500	పట్టా	బొజ్జవెంకట శేషయ్య (వెంకయ్య)	557	552	555	629	జామాయిల్ పంట
1207	558	5.06	1.6800	పట్టా	ఉంగరాలసాయి అభినవ్ (శ్రీనివాసరావు)	581	557	560,559	581	AC షీట్ల నిర్మాణం, జామాయిల్ బోరుబావి
1208			3.3700		బుల్లిసుజాత (జనార్ధన రావు)	581	557	560,559	581	
1209	560-2	2.13	0.1300	పట్టా	ఉంగరాలపుష్పావతి (క్రిష్ణయ్య)	581,565	559	561	558	జామాయిల్ నెల బావి
1210			1.0000		సుంకరబ్రహ్మారెడ్డి (కొండారెడ్డి)	581,565	559	561	558	
1211			1.0000		మల్లుకట్లలక్ష్మీ కమలా కుమారి (పుల్లయ్య)	582,565	559	561	558	
1212	560-3	6.72	3.4700	పట్టా	ఉంగరాలసాయి అభినవ్ (శ్రీనివాసరావు)	581,565	559	561	558	జామాయిల్
1213			2.7500		బొర్రిసుజాత (జనార్ధన రావు)	581,565	559	561	558	జామాయిల్
1214			0.5000		ఉంగరాలక్రిష్ణయ్య (వెంకయ్య)	581,565	559	561	558	
1215	562	4.44	2.5700	పట్టా	మున్నాకుసుమాంబ (శివరామ్)	567	561	530	563	
1216			1.8700		మున్నాఆనంద (శివరాం)	567	561	530	563	
1217	563-1	1.95	0.5900	పట్టా	కొమరికకోటయ్య (రామయ్య)	567	561	562	564	
1218			1.0000		అలహరిసుబ్బులు (వెంకటరామయ్య)	567	561	562	564	
1219			0.3600		ఇతరులు	567	561	562	564	
1220	563-2	1.24	0.5000	పట్టా	అలహరిలక్ష్మమ్మ (రంగయ్య)	567	561	562	564	
1221			0.7400		జమ్ముమాల్యాద్రి (ముత్యాలు)	567	561	562	564	
1222	564-1	0.76	0.2600	పట్టా	కొమరికకోటయ్య (రామయ్య)	567	561	563	565	
1223			0.5000		ఇతరులు	567	561	563	565	
1224	564-2	0.18	0.1800	పట్టా	ఇతరులు	567	561	563	565	
1225	565	1.54	0.7700	పట్టా	జడ శ్రీనివాసులు (సుబ్బయ్య)	566	560,561	564	581	
1226			0.7700		జడభాస్కర్ (సుబ్బయ్య)	566	560,561	564	581	
1227	566	1.46	0.4800	పట్టా	ఇతరులు	567	565	567	581	
1228			0.5100		ఒబ్బనబోయిన కోటయ్య (రోశయ్య)	567	565	567	581	
1229			0.4700		జడకోటేశ్వర రావు (వెంకట్రామయ్య)	567	565	567	581	
1230	568	1.53	0.5200	పట్టా	జమ్ము మాలకొండయ్య (ఓబులు)	573	567	573,570, 569	567	
1231			0.5000		జమ్మునరశింహం (ఓబులు)	573	567	573,570, 569	567	
1232			0.5100		జమ్ముశ్రీనివాసులు (సుబ్బారాయుడు)	573	567	573,570, 569	567	
1233	569	0.43	0.4300	పట్టా	మున్నాకుసుమాంబ (శివరామ్)	570	567	567	568	
1234	570-1	4.27	0.4800	పట్టా	అలహరికాంతిశ్రీ (హరినాద్ బాబు)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1235			0.4700		అలహరిశ్రీకాంత్ (రామారావు)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1236			0.9900		మున్నాఆనంద (శివరాం)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1237			1.1700		మున్నాఆనంద (శివరాం)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1238			1.1600		మున్నామంజులవాణి (ఆనంద్)	52,95,71, 572	53,05,67, 569	529	568	
1239	570-2	0.25	0.2500	పట్టా	అలహరికాంతిశ్రీ (హరినాద్ బాబు)	571 ,572	569,567 530	529	5,73,568	
1240	571	4.40	0.7400	పట్టా	ఇతరులు	5,28,575	570	529	572	
1241			0.4950		ఒబ్బనబోయిన వెంకటేశ్వర్లు (చినయానాది)	5,28,575	570	529	572	
1242			0.9750		అలహరిహరినాద్ బాబు (మనోహన రావు)	5,28,575	570	529	572	
1243			2.1900		అలహరిసుధాకరరావు (ఆదిమూర్తి)	5,28,575	570	529	572	
1244	572	2.87	1.0600	పట్టా	మున్నాకుసుమాంబ (శివరామ్)	575	573,570	571	574,573	
1245			0.7500		అలహరిశ్రీకాంత్ (రామారావు)	575	573,570	571	574,573	

(మిగతా 11వ పేజీలో...)



ఇండస్ట్రీ 4 స్టార్టప్స్‌కు 'కల్పతరువు' విశాఖ

దేశంలో తొలి ఇండస్ట్రీ 4 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ కల్పతరువు

- తొలి దశలో 5 స్టార్టప్స్ ఏర్పాటు
- రెండో దశలో మరో 16 ఏర్పాటుకు రంగం సిద్ధం
- 13 సంస్థలు స్టీల్‌ప్లాంట్ సమస్యలపై పరిశోధనలు
- సాధారణ సమస్యలపై వినూత్న ఆవిష్కరణలకు సిద్ధంగా 8 స్టార్టప్‌లు
- ఆవిష్కరణలను మరిన్ని ప్రభుత్వరంగ సంస్థలకు విస్తరణ
- తాజాగా హిందుస్థాన్ షిప్‌యార్డ్‌తో ఒప్పందం
- ఎన్‌టీపీసీ, ఐవోసీఎల్ వంటి సంస్థలతో చర్చలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలు (కంపెనీ విలువ బిలియన్ డాలర్లకు చేరడం)గా ఎదగాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పానికి విశాఖ కేంద్రంగా మారుతోంది. పారిశ్రామిక రంగంలో నాలుగో తరం సాంకేతిక విప్లవంగా పేర్కొంటున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), రోబోటిక్, ఆటోమేషన్, బిగ్ డేటా వంటి టెక్నాలజీల్లో నూతన ఆవిష్కరణలకు కేంద్ర స్థానమవుతోంది. విశాఖపట్నంలో ఏర్పాటైన దేశంలోనే మొట్టమొదటి ఇండస్ట్రీ 4 సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ 'కల్పతరువు'లో ఈ నూతన ఆవిష్కరణలపై పలు స్టార్టప్స్ సంస్థలు జోరుగా పరిశోధనలు సాగిస్తున్నాయి.

ఇండస్ట్రీ 4 ఆవిష్కరణలను ప్రోత్సహించేలా కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ), ఆంధ్రప్రదేశ్ ఇన్నొవేషన్ సొసైటీ, రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) సంయుక్తంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రాంగణంలో కల్పతరువు పేరిట సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ని రూ. 20 కోట్లతో ఏర్పాటు చేశాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వేడి ఉక్కు ద్రావణం ప్రవహించే చోట్ల, అధిక వేడి ఉండే కొలిమిల వద్ద మనుషులు పనిచేయడం చాలా కష్టం. ప్రమాదాలు జరిగే అవకాశాలూ ఎక్కువ. ఇలాంటి చోట మానవరహితంగా పూర్తి ఆటోమేటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసేలా కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడమే కల్పతరువు ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా ఆర్ఐఎన్ఎల్ ఉక్కు తయారీలో ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పరిష్కారాన్ని చూపేలా పరిశోధనలు చేయడానికి ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్స్‌ను ప్రకటిస్తూ ఉంటుంది. ఇలా ఆర్ఐఎన్ఎల్ ఇచ్చిన సమస్యలపై పరిశోధన చేసి నూతన ఆవిష్కరణలను కనుక్కోవడానికి అనేక స్టార్టప్ సంస్థలు విశాఖ కల్పతరువును వేదికగా చేసుకొంటున్నాయి. తొలి దశలో అయిదు స్టార్టప్స్ పరిశోధనలు ప్రారంభించాయి. తాజాగా రెండో దశలో మరో 16 స్టార్టప్స్ ఆవిష్కరణలను ఎంపిక చేసినట్లు సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) వైజాగ్ అడిషనల్ డైరెక్టర్ సురేష్ 'సాక్షి'కి తెలిపారు. రెండు దశలతో కలిపి 21 స్టార్టప్‌లు ఇక్కడ ఏర్పాటవుతున్నాయి. గతంలో ఏర్పాటైన 5 స్టార్టప్‌లు, తాజా స్టార్టప్‌లలో 8 కంపెనీలు స్టీల్‌ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) సమస్యలపై పరిశోధనలకు ఏర్పాటయ్యాయి. మిగతా 8 స్టార్టప్‌లు సాధారణ సమస్యలపై పరిశోధన చేస్తాయి. ఈ 8 సంస్థలు అందరికీ ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చేలా వినూత్నమైన ఆలోచనలతో వచ్చాయని, అందుకే వాటిని ఎంపిక చేశామని సురేష్ చెప్పారు. తాజాగా వచ్చిన 16 స్టార్టప్స్ పరిశోధనల కోసం కల్పతరువులో ఇంక్యుబేషన్ సెంటర్‌తో పాటు ల్యాబ్, ఆర్థిక సహకారం వంటి ప్రయోజనాలను కల్పిస్తారు.

మరిన్ని ప్రభుత్వ రంగ సంస్థలకు విస్తరణ

ప్రస్తుతం స్టీల్‌ప్లాంట్ సమస్యల పరిష్కారానికే పరిమితమైన కల్పతరువును మరిన్ని ప్రభుత్వరంగ సంస్థలకు విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. తాజాగా మరో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ హిందుస్థాన్ షిప్‌యార్డ్‌తో ఒప్పందం కుదర్చుకున్నామని సురేష్ చెప్పారు. త్వరలోనే షిప్‌యార్డ్ సమస్యలను నాలుగో తరం సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కరించేలా ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. విశాఖ కేంద్రంగా పనిచేస్తున్న ఎన్‌టీపీసీ, విశాఖ పోర్టు, హెచ్‌పీసీఎల్ వంటి మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలతో కూడా చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

అలంకార అరటి.. ఆంధ్రా మేటి!

అర్నమెంటల్ బనానా సాగుకు అనువుగా గోదావరి జోన్

- ఉద్యాన వర్సిటీలో ఫలించిన పరిశోధనలు
- పుష్పగుచ్ఛాలు, గోడలపై అలంకరణల్లో వినియోగం
- వీటి ఆకులతో బయో ప్లేట్స్ తయారీ
- ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం



సాక్షి, అమరావతి: విదేశాల్లో విశేష ప్రాచుర్యం పొందిన అలంకార అరటి (ఆర్నమెంటల్ బనానా) సాగుకు ఆంధ్రప్రదేశ్ అనువైనదిగా గుర్తించారు. ఈ రకం అరటిని సాగు చేసేందుకు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధకులు చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయి. ప్రపంచ ఉద్యాన పరిశ్రమలో అలంకార అరటి రకాలు ఇటీవల కాలంలో విశేష ప్రాచుర్యం పొందుతున్నాయి. అలంకార అరటి రకాలు ఆహ్లాదం గొలిపేలా ఉంటాయి. అందమైన ఆకులు, పువ్వుల కోసం వీటిని పెంచుకుంటారు. అయితే.. ఇవి తినదగిన పండ్లను ఉత్పత్తి చేయలేవు.

6 నెలలకు రూ.లక్ష ఆదాయం

బ్రెజిల్, థాయ్‌లాండ్, మయన్మార్, చైనా దేశాలలో ఈ రకాలు విశేష ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటికి ఆ దేశాల్లో మంచి డిమాండ్ కూడా ఉంది. నాలుగు మూసా జాతులను సంకరపర్చడం ద్వారా వీటిని అభివృద్ధి చేశారు. ఇవి చాలా పొట్టిగా, చిన్నగా.. చూసేందుకు అందంగా కనిపిస్తాయి. ఇంటి పెరట్లోనూ, కుండీలలోను ఈ రకాలను పెంచుకోవచ్చు. ఈ మొక్కలను కనీసం ఒకటిన్నర మీటర్ దూరంలో నాటుకోవచ్చు. నేల స్వభావాన్ని, తోటలోని అనువును బట్టి ఇంకా దగ్గరగా కూడా నాటుకోవచ్చు. వీటికి సోకే ఆకుమచ్చ, గొంగళి పురుగుల నివారణ కోసం కనీస సంరక్షణ చర్యలు చేపడితే చాలు. కుండీ మొక్కలు, ఇంటి ముంగిట, పెరటి తోటల్లో అందం కోసం నాటుకోవడానికి పిలకల్ని ఉత్పత్తి చేయడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ప్రతి 6 నెలలకు ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం పొందే అవకాశం ఉంది. వీటి ఆకులను పుష్పగుచ్ఛాల్లో విరివిగా ఉపయోగిస్తుంటారు. గోడలపై అలంకరణలకు, బయో ప్లేట్స్‌గా కూడా ఉపయోగిస్తున్నారు. విదేశాల్లో మాత్రమే సాగవుతున్న ఈ రకాల సాగుకు రాష్ట్రంలోని గోదావరి జోన్‌లోని ఉష్ణ మండల ప్రాంతం అనువైనదిగా గుర్తించారు. ఆ దిశగా రైతులను ప్రోత్సహించే దిశగా ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది.

సత్ఫలితాలిచ్చాయి



గోదావరి మండలంలో ప్రధాన పండ్ల అరటిలో ఆర్నమెంటల్ అరటి జాతుల సాగుపై చేసిన పరిశోధనలు సత్ఫలితాలిచ్చాయి. తేమతో కూడిన పరిస్థితులలో వీటి సాగుపై అధ్యయనం చేశాం. మన ప్రాంత వాతావరణానికి అనువుగా, వీటి సామర్థ్యాన్ని అంచనా వేయడానికి ఈ పరిశోధన ఎంతగానో దోహదపడుతుందని గుర్తించాం.

– డి.బేబి శ్రీదివ్య, ఎమ్మెస్సీ విద్యార్థిని, వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ

సత్ఫలితాలిస్తున్న పరిశోధనలు



పీహెచ్‌డీ విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు సత్ఫలితాలిస్తున్నాయి. మన ప్రాంతం వీటి సాగుకు అనువైనదిగా గుర్తించాం. రైతులకు పరిశోధనా ఫలాలు అందించేందుకు పీహెచ్‌డీ విద్యార్థులు చేస్తున్న పరిశోధనలు ఉపయోగపడుతున్నాయి.

– డాక్టర్ ఎస్.సూర్యకుమారి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్, వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ

న్యూస్‌మేకర్

కశ్మీర్ పేరు చెప్తే అందమైన ప్రదేశాలే గుర్తొస్తాయి.
కాని ఆ లోయలో దాగిన రుచులు అన్వేషిస్తే తప్ప తెలియదు.
శాకాహారమైనా మాంసాహారమైనా స్వచ్ఛమైన దినుసులతో గుమ్మెత్తిస్తారు.
'మేము ఎలా వండుతామో నా వంట చూసి తెలుసుకోండి' అని
కశ్మీర్ వంట చేసి చూపుతోంది రుక్సార్ సయీద్.
కశ్మీర్ మహిళలు పెద్దగా పాల్గొనని
'మాస్టర్ షెఫ్ ఆఫ్ ఇండియా' తాజా సిరీస్‌కు రుక్సార్ స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది.
పోటీని తట్టుకుని టాప్ 12లో నిలిచిన ఆమెను చూసి
కశ్మీర్‌లో ఆడవాళ్లు గర్విస్తున్నారు.



రుక్సార్ సయీద్

టేస్ట్ ఆఫ్ కశ్మీర్

సోనీ లివ్‌లో ప్రసారమవుతున్న తాజా సీజన్ 'మాస్టర్ షెఫ్ ఆఫ్ ఇండియా' కోసం రుక్సార్ సయీద్ (33) 'షబ్ దేక్' అనే కశ్మీరీ వంట చేసింది. 'ఇది మా అమ్మమ్మ నుంచి మా అమ్మకు, మా అమ్మ నుంచి నాకు అందిన వంట. ముదురు గుమ్మడికాయ, నాటుకోడి, ఆల్‌బకారా ఎండు గుజ్జు వేసి చేస్తాం. చాలా బాగుంటుంది' అంది. జడ్జీలుగా ఉన్న ప్రముఖ షెఫ్‌లు వికాస్ ఖన్నా, రణ్‌వీర్ బ్రార్, పూజా ధింగ్రా... కొద్దిగా రుచి చూసి 'అద్భుతం' అన్నారు. ఆమె ఇంకో ఎపిసోడ్‌లో 'షికారా రైడ్' అనే అల్పాహారం చేసింది. మటన్ కోఫ్తాను, పుదీనా మసాలాతో రంగరించి చేసింది. టేస్ట్ అదిరిందని వేరే చెప్పాలా?

'కశ్మీర్ లోయంతా రకరకాల మసాలా దినుసులు, మేం మాత్రమే తినే ఆకుకూరలు, కాయగూరలు ఉన్నాయి. వాటిని వండే పద్ధతి అందరికీ తెలియదు. మాస్టర్ షెఫ్ ద్వారా దేశమంతటికీ ఆ రుచులను తెలియజేయాలనుకుంటున్నాను' అంటుంది రుక్సార్ సయీద్.

ఆమె సంకల్పం గట్టిదిలాగుంది. తాజా సీజన్‌లో మహా మహా వంటగాళ్లు, వంటగత్తెలు పోటీ పడితే తుది జాబితాలో 22 మంది ఉంటే, వారిలో చాలామందిని అధిగ'మించి' టాప్ 12కు చేరింది రుక్సార్. దాంతో కశ్మీర్‌లో ఇప్పుడు ఈ షోను అక్కడి స్త్రీలు చూస్తున్నారు. రుక్సార్‌ను తమ ప్రతినిధిగా, తమ సామర్థ్యాలకు కొలమానంగా చూస్తున్నారు. 'ఆ సంతోషం చాలు నాకు. నన్ను స్ఫూర్తిగా తీసుకుని స్త్రీలు ముందుకు రావాలి' అంటుంది రుక్సార్.



ఫుడ్ టెక్నాలజీలో డాక్టరేట్

రుక్సార్ సయీద్‌ది పుల్వామా జిల్లాలోని పామ్‌పోర్ అనే ప్రాంతం. నిత్యం మంచు కురిసే ఈ ప్రాంతంలో కవులు ఎక్కువ. 'నేను కవిత్వం రాయను. కాని ప్లేట్‌లో పదార్థమే ఒక కవిత్వమంత అందంగా అమర్చగలను' అంటుంది రుక్సార్. ఫుడ్ టెక్నాలజీలో పీహెచ్‌డీ చేసిన రుక్సార్ అందరిలా ఏ లెక్చరర్ పోస్ట్‌కో వెళ్లలేదు. 'నాకు ఆహారం మీద సంపూర్ణ అవగాహన ఉంది. ముఖ్యంగా ఫ్రోజెన్ ఫుడ్‌ను సరిగా అమ్మగలిగితే తక్షణం వేడి చేసుకుని తినాలనుకునేవారికి మేలు జరుగుతుంది. కాని ఆహారంలో కల్తీ ఎక్కువ. ఈ కల్తీ విషంతో సమానం. అందుకే నేను ఏ కల్తీ లేని ఫ్రోజెన్ ఫుడ్‌ను అమ్మాలని ఖాలిస్ ఫుడ్స్ పేరుతో చిన్న సంస్థను మొదలుపెట్టాను. చికెన్ ఉత్పత్తులను కశ్మీర్‌లో అమ్ముతున్నాను. కశ్మీర్‌లో ఉద్యోగం చేయడం కన్నా ఉద్యోగాలు కల్పించడమే ఎక్కువ అవసరం అని నేను భావిస్తాను. నిరుద్యోగం పోవాలంటే ఇలాగే చేయాలి. నా సంస్థ బాగా నడుస్తోంది. కాని దేశవ్యాప్తంగా పంపాలంటే కొన్ని చిక్కులు ఉన్నాయి. ఈ లోపు నేను, నా బ్రాండ్ తెలియడానికి మాస్టర్ షెఫ్ ప్రోగ్రామ్‌కు వచ్చాను' అని తెలిపింది రుక్సార్.

అంతే తేడా

'వంట అందరు ఆడవాళ్లూ చేస్తారు. కాని ఫుడ్ షోలలో ఆ వంటను శాస్త్రీయంగా చేయాలి. అంతే తేడా. కశ్మీర్‌లో వంట తెలిసిన యువతీ యువకులు బాగానే ఉన్నారు. నేను ఈ షో ద్వారా గడించిన అనుభవంతో వారికి సాయం చేయాలనుకుంటున్నాను. ఆహారం తయారు చేయడంలో మెళకువలు తెలిపి వారు ఫుడ్ జాయింట్‌లు ఏర్పాటు చేసుకుని తమ కాళ్ల మీద తాము నిలబడేలా చూడాలనుకుంటున్నాను. ఇందుకు కావాల్సిన సామాగ్రి నేనే సమకూరుస్తాను' అంది. ఒక కొడుకు, ఒక కూతురు ఉన్న రుక్సార్ తన భర్త సాదిక్ అహ్మద్ సహకారం వల్లే ఇలా షోకు వచ్చినట్టుగా తెలిపింది. 'ఆడవాళ్లూ.. ప్రయత్నించండి. ఓడిపోవద్దు' అనేది రుక్సార్ సందేశం.

(...10వ పేజీ తరువాయి)

1246			1.0600		నక్కానవనీతం (పొట్టయ్య)	575	573,570	571	574,573	
1247	576-1	1.48	0.7400	పట్టా	అప్పాడికాంతమ్మ (నారాయణ)	577	575	528	574	
1248			0.7400		దాపలదేవదానం (సోమయ్య)	577	575	528	574	
1249	576-2	1.61	1.0100	పట్టా	వేల్పులకొండయ్య (మునలయ్య)	577	575	528	574	
1250			0.6000		సున్నామంజులవాణి (ఆనంద్)	577	575	528	574	
1251	578-1	2.11	0.7000	పట్టా	యనమలరామయ్య (మాలకొండయ్య)	599	577	527	579	
1252			0.5500		యనమలమధు మోహనరావు (మాలకొండయ్య)	599	577	527	579	
1253			0.8600		కుమిగళ్లపూడిసుబ్రహ్మణ్యం (గురవయ్య)	599	577	527	579	
1254	578-2	2.08	1.1500	పట్టా	నల్లాప్రమీల (కోటేశ్వరరావు)	599	577	527	579	
1255			0.9300		కుమిగళ్లపూడిసుబ్రహ్మణ్యం (గురవయ్య)	599	577	527	579	
1256	579	2.93	2.9300	పట్టా (లక్ష్మి రెడ్డి)	పిల్లిరామకృష్ణా రెడ్డి	599	580,574	578	580 నెలబావి	జామాయిల్
1257	580-1	0.25	0.2500	పట్టా	అలహరిశ్రీకాంత్ (రామారావు)	599	574	579	581	
1258	583-2	4.23	0.1600	పట్టా	వంగరాలవెంకటలక్ష్మి (శ్రీనివాసరావు)	599	584	582	596,597 586,587	జామాయిల్
1259			1.0000		గాలిపడిసాయిచంద్ (ఉమామహేశ్వరరావు)	599	584	582	596,597, 586,588	జామాయిల్
1260			1.0000		జాగర్లమూడి వెంకటసుబ్బారావు (శేషయ్య)	599	584	582	596,597 586, 589	జామాయిల్
1261			1.0350		ఒబ్బనబోయిన మహేశ్వరరావు (మాలకొండయ్య)	599	584	582	596,597 586,590	జామాయిల్
1262			1.0350		ఒబ్బనబోయిన మధుసూదనరావు (మాలకొండయ్య)	599	584	582	596,597, 586,591	జామాయిల్
1263	583-3	4.50	1.3000	పట్టా	ఒబ్బనబోయిన వెంకటేశ్వర్లు (చినయానాది)	599	584	582	586	జామాయిల్
1264			1.1200		ఉంగరాలశ్రీనివాసరావు (కృష్ణయ్య)	599	584	582	586	జామాయిల్
1265			0.6000		ఆదునుమల్లిశ్యామకుమారి (వెంకటేశ్వర్లు)	599	584	582	586	జామాయిల్
1266			0.6900		జమ్ముబ్రహ్మయ్య (మాలకొండయ్య)	599	584	582	586	జామాయిల్
1267			0.1900		ఒబ్బనబోయినలక్ష్మమ్మ (యానాది)	599	584	582	586	జామాయిల్
1268			0.6000		ఒబ్బనబోయినపుల్లయ్య (యానాది)	599	584	582	586	జామాయిల్
1269	584	4.60	3.6800	పట్టా	అళహరివెంకటేశ్వరరావు (రామయ్య)	599	584	582	586	మామిడి చెట్లు
1270			0.9200		ఉంగరాలశ్రీనివాసరావు (కృష్ణయ్య)	599	584	582	586	మామిడి చెట్లు
1271	585	2.34	2.3400	పట్టా	అళహరివెంకటేశ్వరరావు (రామయ్య)	586	589	584	589	
1272	589	8.52	0.0050	పట్టా	అళహరిమన్మోహనరావు (ఆదిమూర్తి)	588	629	5,84,585	590,	మామిడి చెట్లు
1273			1.0300		అలహరిలోకేష్ బాబు (మన్మోహనరావు)	588	629	5,84,585	590,	
1274			0.1700		అలహరిహరినాథ్ బాబు (మన్మోహన రావు)	588	629	5,84,585	590,	
1275			0.4300		అలహరివంశీ ధర్ (మన్ మోహన్ రావు)	588	629	5,84,585	590,	
1276			0.4250		అలహరిఆదిమూర్తి (మన్ మోహన్ రావు)	588	629	5,84,585	590,	
1277			2.0600		అళహరిజయంత్ మైనర్‌గా (బాలకృష్ణ)	588	629	5,84,585	590,	
1278			2.0500		అళహరివెంకటేశ్వరరావు (రామయ్య)	588	629	5,84,585	590,	
1279			2.3500		అళహరిఅనూరాధ (బాలకృష్ణ)	588	629	5,84,585	590,	
1280	610	0.21	0.2100	పట్టా	దాపలరమణయ్య (మీరాసాహెబ్)	19	16	18	19	చిన్నచేపల చెరువు
1281	614	5.16	5.1600	పట్టా	మన్నూరుశివానంద ప్రభు (కేశవ ప్రభు)	613	61	19	61	చిన్నచేపల చెరువు
		మొత్తం	951.77							

2018 భూసేకరణ , పునరావాసము, పున: స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2018 లోని 22 చట్టం) ద్వారా సవరించబడిన విధముగా 2013 భూసేకరణ, పునరావాసము, పున:స్థాపనలో నిష్పాక్షిక నష్ట పరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టం (2013 లో 30 వ చట్టం) సెక్షన్ 10 (ఎ) ప్రకారము "గుడ్లూరు మండలము రావూరు గ్రామము నందు పారిశ్రామిక కూడలి/పరిశ్రమలు స్థాపించుట"సామాజిక ప్రభావ అంచనా ప్రకటనకు మినహాయింపు ఇవ్వడమైనది.

సదరు పై తెలిపిన భూ సేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, యినుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు జరుపు త్రవ్వకం సమయములో బయల్పడిన పక్షంలో సదరు భూమిని తీసుకున్న ఉద్దేశ్యము నెరవేరుటకు ఉపయోగాయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

సం/- హరి నారాయణన్.యం, కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

ఆమె సక్సెస్ మంత్రా...

● సందర్భం

వ్యూహ చతురత వృత్తి నిబద్ధత

అనుభవం నేర్పిన పాఠాలు అద్భుత విజయాలను సొంతం చేస్తాయి. రెండు దశాబ్దాలకు పైగా ఎన్నో కార్పొరేట్ కంపెనీలలో పని చేసిన ఈప్సితా దాస్‌గుప్తా ఎన్నో విలువైన పాఠాలను నేర్చుకుంది. అమెరికాలో యాపిల్ సర్వీసెస్‌లో సీనియర్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్‌గా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకుంది.
తాజాగా... అమెరికన్ మల్టీ నేషనల్ ఐటీ కార్పోరేషన్ 'హెచ్‌పీ ఇండియా' సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్‌వీపీ), మేనేజింగ్ డైరెక్టర్‌గా నియామకం అయింది...


ఇప్సితా దాస్‌గుప్తా

పనిలోని కష్టమే ఇష్టమైతే అంతకంటే సుఖం ఏమున్నది?

కొలంబియా యూనివర్శిటీలో మ్యాథ్స్, ఎకనామిక్స్‌లో డిగ్రీ, హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో ఎంబీఏ చేసిన ఈప్సితా ఎన్నో మల్టీ నేషనల్ కంపెనీలలో పనిచేసింది. ముంబై రోడ్లపై ఉరుకులు, పరుగులు, పని భారంతో నిద్రలేని రాత్రులు ఆమెకు కొత్తేమీ కాదు.

కుటుంబ జీవితాన్ని, వృత్తి జీవితాన్ని సమన్వయం చేసుకోడంలో సమస్యలు తలెత్తాయి.

'నాకు కష్టంగా ఉంది' అని మాత్రం ఎప్పుడూ అనుకోలేదు.

ఎన్నో కంపెనీలలో మార్కెటింగ్, స్ట్రాటజీ విభాగాలకు నేతృత్వం వహించి మన దేశంతో సహా బంగ్లాదేశ్, శ్రీలంకలలో పనిచేసింది ఈప్సిత. ఆఫీస్ గదికే పరిమితం కాకుండా జనాల్లోకి వెళ్లి క్లయింట్స్ అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండేది. వాటికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించుకునేది.

యాపిల్‌కు ముందు స్టార్ ఇండియా ప్రెసిడెంట్ ఆఫ్ కార్పొరేట్ స్ట్రాటజీ, జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ దక్షిణ ఆసియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా పని చేసిన ఈప్సిత వృత్తికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే ముందు ఒకటికి పదిసార్లు ఆలోచిస్తుంది. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరితో చర్చిస్తుంది.

'తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవచ్చునేమోగానీ, ఆ నిర్ణయం ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితులను వెనక్కి తీసుకోలేదు. అందుకే ఒక నిర్ణయం తీసుకునే ముందు వంద కోణాల్లో ఆలోచిస్తాను' అంటుంది ఈప్సిత.

ఉద్యోగంలోకి అప్పుడే వచ్చిన రోజుల్లో ఈప్సితాలాంటి కొత్త ఉద్యోగులకు సీనియర్‌ల నుంచి వినిపించిన మాట 'ఇలా ఎవరైనా ఆలోచిస్తారా?'

> 'మీకు ఇన్‌స్పిరేషన్ ఎవరు?' అనే ప్రశ్నకు ఈప్సితా చెప్పే జవాబు...
> వీరు వారు అని కాదు. నేను మాట్లాడే ప్రతి వ్యక్తి నుంచి ఎంతో కొంత ఇన్‌స్పైర్ అవుతుంటాను. సాధారణ ప్రజల నుంచి ఇన్వెస్టర్‌లు, లీడర్‌లు, ఆర్టిస్టుల వరకు నాకు ఎంతోమంది రోల్ మోడల్స్ కనిపిస్తారు'

అందరిలాగే ఈప్సితా ఆలోచించినట్లయితే ఆమెకు ఇంత పేరు వచ్చేది కాదేమో.

'ఇలా కూడా చేయవచ్చు... అంటూ సంప్రదాయ విధానాలకు భిన్నంగా ఆలోచించేదాన్ని. ఇది సీనియర్‌లకు రుచించేది కాదు. అయితే నా ఆలోచనల్లో సత్తా ఉందని ఆ తరువాత నిరూపణ అయింది' అంటుంది ఈప్సితా.

వృత్తిరీత్యా ఈప్సితా దాస్‌గుప్తా ఒక సమస్యకు పరిష్కారం వెదకగానే పని అక్కడితో ఆగిపోదు. 'మేమున్నాం' అంటూ కొత్త సమస్యలు పుట్టుకొస్తుంటాయి. గత సమస్యలతో వీటికి పోలిక ఉండకపోవచ్చు. కొన్నిసార్లు పరిష్కారం దుర్భేద్యంగా అనిపించవచ్చు. ఇలాంటి సమయంలోనే వ్యూహకర్తలు చురుగ్గా ఆలోచించాలి.

వ్యూహకర్తగా ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపిన ఈప్సితా దాస్‌గుప్తా ఎంతోమందికి రోల్ మోడల్‌గా నిలిచింది.


డాక్టర్ మురళీకృష్ణ

నేను జయించాను

వైద్యులు రోగులకు వైద్యం చేస్తారు. పేషెంట్ వ్యాధిని అంచనా వేసి, పరీక్షలతో నిర్ధారణకు వచ్చి, సిలబస్‌లో చదివిన సమాధానాలతో వైద్యం చేస్తారు. మరి... అప్పటి వరకు లేని కొత్త రోగం వస్తే? చికిత్స కోసం అప్పటికే చదివిన సిలబస్‌లో సమాధానం ఎలా వెతకాలి? వైద్య విద్యలో చెప్పని పాఠాల కోసం అన్వేషణ ఎలా మొదలు పెట్టాలి? అందుకే... 'పేషెంట్‌లు, పరిశోధనలే నా గురువులు' అన్నారు డాక్టర్ మురళీకృష్ణ. ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ... నిర్ధారిత ప్రయోగాలు, నిరూపిత సమీకరణలతో వైద్యం చేయడానికే పరిమితం కాకూడదు. రోగికి అవసరమైన కొత్త సమీకరణాలను వైద్యులు సృష్టించగలగాలన్నారు. బ్రాండ్స్ ఇంపాక్ట్ సంస్థ విశేషంగా వైద్యసేవలందించిన వైద్యులను ఇటీవల న్యూఢిల్లీలో గౌరవించింది. పేదవారికి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తూ 'హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్ 2023' పురస్కారం అందుకున్నారు తెలుగు డాక్టర్ మురళీకృష్ణ.

మైక్రో బయాలజీ నడిపించింది!

"మాది అంబేద్కర్ కోనసీమ జిల్లా, రామచంద్రాపురం. కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్, అదే కాలేజ్‌లో ఎం.డీ (మైక్రో బయాలజీ) కూడా చేసి, సాంక్రమిక వ్యాధుల నిపుణుడిగా ప్రాక్టీస్ చేస్తున్నాను. మైక్రో బయాలజీలో చేరడం ఇష్టంతో కాదని చెప్పడానికి ఏ మాత్రం మొహమాట పడను. సీటు వచ్చిన కోర్సుతో రాజీ పడిపోయాను. కానీ కోర్సు మొదలైన తర్వాత ఏర్పడిన ఆసక్తిని మాటల్లో వర్ణించలేను. నేరుగా వైద్యం చేయడం కంటే వైద్యరంగానికి అవసరమైన తెర వెనుక కృషి చాలా సంతృప్తినిచ్చింది. గర్భిణులు, ఇతర వ్యాధిగ్రస్థులకు పరీక్షల కోసం సేకరించిన రక్త నమూనాలను తీసుకుని ఎయిడ్స్ వైరస్ గురించి ప్రభుత్వం చాలా గోప్యంగా పరీక్షలు నిర్వహించేది. మనదేశంలో వెయ్యిలో 15 మందిలో ఎయిడ్స్ వైరస్ ఉన్నట్లు, అది దక్షిణాది ఆఫ్రికా దేశాల నుంచి మనదేశంలోకి వస్తున్నట్లు తెలుసుకున్నాం. దేశంలో ప్రభుత్వ సంస్థల దగ్గర ఉన్న సమాచారమంతటినీ సేకరించాను. అన్ని సంస్థల దగ్గరున్న సమాచారం కంటే ఎక్కువ డాటా నా దగ్గరుంది. అప్పట్లో మనదగ్గర ఎయిడ్స్‌కి వైద్యం చేసే డాక్టర్‌లు లేరు. అనుబంధ సమస్యలకు వైద్యం చేసే నిపుణులే హెచ్‌ఐవీకి కూడా మందులిచ్చేవారు. ఆ ఖాళీని భర్తీ చేయాలనుకున్నాను. రెండు తెలుగు రాష్ట్రాల్లో తొలి హెచ్‌ఐవీ ఫిజీషియన్‌ని నేనే.

వారానికి ఇద్దరు పేషెంట్‌లు!

సొంత ప్రాక్టీస్ మొదలుపెట్టింది 2000లో. మొదట్లో వారానికి ఇద్దరు లేదా ముగ్గురు పేషెంట్‌లు వచ్చేవారు. దాంతో నా సమయాన్ని ఎయిడ్స్ అధ్యయనానికి ఉపయోగించాను. ప్రముఖ పరిశోధకులందరూ శాస్త్రం ఆధారంగా ఎయిడ్స్‌కు వైద్య శోధన మొదలు పెట్టారు. నా అధ్యయనం , పరిశోధనలను పేషెంట్ వైపు నుంచి మొదలు పెట్టాను. ఎయిడ్స్‌కి మాంటూక్స్ టెస్ట్ అలాంటిదే. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు వ్యాధినిరోధక శక్తిని కోల్పోయి టీబీ సోకడం సర్వసాధారణంగా జరిగేది. ఎయిడ్స్ మరణాల్లో ఎక్కువ టీబీ మరణాలే ఉండేవి. '13వ ఇంటర్నేషనల్ ఎయిడ్స్ కాన్ఫరెన్స్' సౌత్ ఆఫ్రికాలోని దర్బన్‌లో జరిగింది. ఆ సదస్సులో నేను 'మాంటూక్స్ టెస్ట్' ఎయిడ్స్ తీవ్రత పట్ల ఒక అంచనాకు రావచ్చని చెప్తూ నా పరిశోధన పత్రాన్ని సమర్పించాను. అది ఎయిడ్స్ చికిత్సలో కొత్త దృక్పథానికి దారి తీసింది. ఎయిడ్స్ చికిత్సలో వైద్యం మొదలు పెట్టిన వారం రోజుల నుంచి రికవరీ స్పష్టంగా తెలుస్తుంది. అయితే జీవితకాలం మందులు వాడాల్సిందే. పేషెంట్ తిరిగి తన పనులకు వెళ్లగలిగేటట్లు చేయడం నా వైద్యం ఉద్దేశం. ఈ వ్యాధి పేదవాళ్లలోనే ఎక్కువ. వారికి వైద్యం చేయడంలో టెస్ట్‌ల మీద ఆధారపడకుండా వ్యాధి లక్షణాలు, చిహ్నాలను బట్టి తీవ్రతను అంచనా వేసి చికిత్స చేస్తాను. అలాగే రెండం చెల ఔషధాలతో వైద్యం చేయడం కూడా నేను చేసిన మరో ప్రయోగం. ఫ్రాన్స్‌లో జరిగిన 'ఇంటర్నేషనల్ సింపోజియమ్ హెచ్‌ఐవీ ఎమర్జింగ్ మెడిసిన్' సదస్సులో పేపర్ సమర్పించాను. నేను ప్రతిపాదించిన పదేళ్ల తర్వాత 2019 నుంచి ఇప్పుడు అంతర్జాతీయంగా టూ డ్రగ్స్ చికిత్సనే అనుసరిస్తున్నారు.

కోవిడ్‌కి ఇంట్లోనే వైద్యం

కోవిడ్ వైద్యరంగానికి పెద్ద సవాల్ అనే చెప్పాలి. ఒక వ్యాధికి మందులు రావాలంటే దశాబ్దాల పరిశోధన తర్వాత మాత్రమే సాధ్యం. కొత్త వ్యాధి, పైగా ఒక్కసారిగా విజృంభించినప్పుడు రోగులందరికీ ఒకేసారి నాణ్యమైన వైద్యం అందించడం ఎవరికీ సాధ్యం కాదు. వ్యాధి విస్తరించినంత వేగంగా ప్రత్యామ్నాయాల అన్వేషణ కూడా జరగాలన్న ఆలోచనతో సులభంగా, చవగ్గా దొరికే మందులతో హోమ్‌కేర్ కిట్ రూపొందించాను. కోవిడ్ మీద అవగాహన కోసం వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాను. ఒక్కో పోస్ట్ వేలసార్లు షేర్ అయింది. వైద్యం కోసం పేషెంట్‌లు అప్పుల పాలు కాకూడదనేది నా పాలసీ. అందుకోసమే నా తాపత్రయమంతా. కోవిడ్ మీద కూడా అవగాహన పుస్తకం తెచ్చాను. కోవిడ్ తర్వాత వస్తున్న సమస్యల మీద అధ్యయనం ఇంకా కొనసాగుతోంది. నాలుగు ఇంటర్నేషనల్ సెమినార్‌లలో పేపర్‌లు ప్రెజెంట్ చేశాను. ఇంకా చేస్తాను కూడా. ఒక డాక్టర్‌గా వైద్యరంగం నేర్పించిన జ్ఞానంతో పేషెంట్‌లను ఆరోగ్యవంతులను చేయడానికి కషి చేయడం అనేది నూటికి తొంభై తొమ్మిది మంది చేసే పని. నా కృషితో వైద్యరంగానికి తోడ్పాటు అందించడం నా విజయం. మొదట ఆరోగ్యపరంగా నన్ను నేను జయించాను. ఆ తర్వాత జీవితాన్ని జయించాను. మా ఇంట్లో తొలి వైద్యుడిని నేనే. నా పిల్లలిద్దరిలో ఎవరూ వైద్యరంగం పట్ల ఆసక్తి చూపకపోవడమే మనసుకు బాధ కలిగించే విషయం'' అన్నారు ప్రజారోగ్య పరిరక్షణలో జీవన సాఫల్య పురస్కారం అందుకున్న డాక్టర్ మురళీకృష్ణ.

– వాకా మంజులారెడ్డి,
సాక్షి ఫీచర్స్ ప్రతినిధి


'హెల్త్ కేర్ ఎక్స్‌లెన్స్ అవార్డ్ 2023' అందుకుంటున్న డాక్టర్ మురళీకృష్ణ

ఎయిడ్స్ అవగాహన వ్యాసాలు

హెచ్‌ఐవీ గురించి మన సమాజంలో విపరీతమైన భయం రాజ్యమేలుతున్న రోజులవి. ఆ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం కోసం నగరాలు, పట్టణాలు, చిన్న కాలనీలు, గ్రామాల్లో ఐదు వందలకు పైగా సమావేశాల్లో ప్రసంగించాను. వయోజనుల్లో అవగాహన కోసం 'అక్షర గోదావరి' పేరుతో క్లుప్తంగా, సరళంగా సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రాశాను. మొదట మా జిల్లాలో ప్రయోగాత్మకంగా మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టును తర్వాత అన్ని జిల్లాలకూ విస్తరించారు. ఆశ వర్కర్స్, రీసోర్స్ పర్సన్స్‌కి ప్రామాణిక గ్రంథంగా నా రచననే తీసుకున్నారు. హెచ్‌ఐవీ గురించిన అవగాహన వ్యాసాలతో 'ఎయిడ్స్' పేరుతో పుస్తకాన్ని ప్రచురించాను. ఆ పుస్తకం పునర్ముద్రణలతో పదేళ్లలో ఎనిమిది వేల కాపీలు అమ్ముడవుతుందని నేను కూడా ఊహించలేదు. ఎంబీబీఎస్‌లో కాలేజ్ మ్యాగజైన్‌కి ఎడిటర్‌గా పని చేసిన అనుభవమే ఇప్పటికీ నా అధ్యయనాలన్నింటినీ అక్షరబద్ధం చేయిస్తోంది.

- డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ఎం.డి.,
కాకినాడ, ఆంధ్రప్రదేశ్